

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 7 అక్టోబర్ 2023 16 పేజీలు


## అల్పాహారం పథకంతో మెరుగైన ఏకాగ్రత సాధ్యం



**జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా ఎమ్మెల్యేతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమానికి శ్రీకారం**

**భూపాలపల్లి రూరల్, అక్టోబరు 6, ప్రభాతవార్తః** ప్రభుత్వం కొత్తగా తీసుకవచ్చిన అల్పాహారం పథకంతో మెరుగైన ఏకాగ్రత సాధ్యమవుతుందని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో సీఎం..

2లో..

## నాటి తెలంగాణ ఉద్యమానికి నిలయం

# పోరుగల్లు



రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్





- నేడు ప్రగతి పథంలో ఓరుగల్లు
- కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలిచిన ప్రజలకు రుణపడి ఉంటాం
- ఐదు సార్లు అశీర్వదించిన వినయ్‌భాస్కర్‌ను ఆరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలి
- పశ్చిమలో రూ.900కోట్లతో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- గూలాబీమయమైన ఓరుగల్లు బహిరంగ సభకు భారీగా తరలి వచ్చిన పార్టీ శ్రేణులు

వివరాలు 2 లో..

**హన్మకొండ, ప్రభాతవార్త ప్రతినిధి** తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షల కోసం స్వరాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలు ఏకతాటిపైకి వచ్చిన కేసీఆర్ నాయకత్వంలో జరిగిన ఉద్యమాలకు పురుడుపోసిన గడ్డ పోరుగల్లు(ఓరుగల్లు)అని ఎన్నో తెలంగాణ భారీ బహిరంగ సభలకు హన్మకొండ నిలయంగా మారిందని ఉద్యమాలకు ఊపిరి పోసిన ఓరుగల్లు ప్రజలు కేసీఆర్ వెన్నంటే ఉండి రాష్ట్ర సాధనలో ప్రత్యేక భూమిక పోషించారని ఇక్కడి ప్రజలకు రుణపడి ఉంటామని రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఓరుగల్లు పర్యటనకు వచ్చిన సందర్భంగా రూ. 900కోట్ల..

2లో..

- భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్

## గంజాయి, గుడుంబా అక్రమ మద్యాన్ని...

# అరికట్టాలి

2 లో..




**భూపాలపల్లి రూరల్, అక్టోబరు 6, ప్రభాతవార్తః** రాబోయే ఎన్నికల్లో గంజాయి, గుడుంబా, అక్రమ మద్యాన్ని అరికట్టాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ సూచించారు. శుక్రవారం భూపాలపల్లి పోలీసు కార్యాలయంలో పోలీస్, ఎక్సైజ్‌శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో అక్రమ మద్యాన్ని కల్లెం వేసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసే చెక్‌పోస్టుల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే సరుకును కట్టడి...

- సోదాలు నిర్వహిస్తున్న ఎసిబి అధికారులు
- రాములుతండాలో కలకలం

2 లో..



## వ్యవసాయశాఖాధికారి ఇంట్లో

# సోదాలు



**గూడూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని రాములుతండాలో ఉన్న కరీంనగర్ వ్యవసాయశిక్షణా కేంద్రం డిడి వీరునాయక్ ఇంట్లో శుక్రవారం ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సంఘటన ఆ తండాతో పాటు మండలంలో కలకలం రేపింది. వీరునాయక్ జనగాం జిల్లా వ వ్యవసాయాధికారిగా పని చేస్తున్న సమయంలో అతనిపై ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ఎసిబి కేసులు నమోదు చేసినట్లు సమాచారం. కాగా ఈ క్రమంలో శుక్రవారం ఎసిబి అధికారులు వీరునాయక్‌కు అతని సమీప బంధువుల ఇళ్లలో ఏకకాలంలో దాడులకు దిగినట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలోనే ఎసిబి డిఎస్‌పి సాంబయ్య ఆధ్వర్యంలో చేపట్టిన

# నాటి తెలంగాణ ఉద్యమానికి నిలయం పోరుగల్లు

హన్మకొండ,ప్రభాతవార్త ప్రతినిధి

**మొదటి పేజి తరువాయి :** వ్యయతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనులు ప్రారంభో త్సవాలు చేశారు.అనంతరం హన్మ కొండ బాల సముద్రంలోని హయగ్రీవ చారి గ్రౌండ్‌లో పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ నాటి ఉద ్యమ నేత నేటి సీఎం కేసీఆర్ స్థాపించిన గులాబీ పార్టీ ఆధ్వర్యంలో హన్మకొండ వేదికగా తెలంగాణ సాధన కోసం ప్రజా గర్జన లాంటి భారీ బహిరంగ సభలు జరిగినాయని నాడు ఉద్యమాల సభలకు హన్మకొండ నియోజకవర్గం నిలయంగా మారిందని తెలంగాణ ఉద్యమానికి ఓరుగల్లుప్రజలే ఊపిరి అని ఇక్కడి ప్రజలందరికీ రుణపడి ఉంటామని అన్నారు.చారిత్రాత్మక





ఓరుగల్లు నగరాన్ని కేసీఆర్ ఆశీస్సులతో వేల కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోనే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడం కోసం 13అంతస్తులతో వందల కోట్లతో నిర్మిస్తున్నామని దసరలోపే ఆసుపత్రిని ప్రారంభిస్తామన్నారు.వైద్యంతో పాటు విద్య రంగంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని హైదరాబాద్ తర్వాత ఐటీ రంగంలో ఓరుగల్లు ఐటీ హబ్‌గాఅభివృది చెందుతుందని అనేక ఐటీ కంపెనీలు ఓరుగల్లు వైపు చూస్తున్నాయని వందలాది మందికి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్‌తర్వాత రెండోవ రాజధానిగా చారిత్రాత్మక ఓరుగల్లు నగరం సీఎం కేసీఆర్ ఆశీస్సులతో అభివృద్ధి జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో నాటి ఉద్యమ నేత సీఎం కేసీఆర్‌కు అండగా నిలిచి ఎన్నో ఉద్యమాలకు ఊపిరి ఊదిన ఉద్యమ గడ్డైన ఓరుగల్లు 2001 నుండి కేసీఆర్‌కు అండద ండలు అందించిందని ఎన్నో ఉద్యమాలకు నిలయం ఈ ఓరుగల్లు అని గుర్తు చేశారు.23సంవత్సరాల సుదీర ్ఘ పోరాటంలో కేసీఆర్‌కు శక్తియుక్తిని అందించింది ఓరుగల్లే అని మంత్రి కేటీఆర్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశంలోనే ఆదర ్శంగా నిలుస్తున్నాయని రైతుబంధు,రైతుబీమా,సాగునీరు,త్రాగునీరు,24గంటల ఉచిత కరెంట్, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, తెలంగా ణ భూములను సశ్యామలం చేయడానికి కాళేశ్వం లాంటి భారీ ప్రాజెక్టును నిర్మించి సీఎం కేసీఆర్ రైతు బాంధవుడు అయ్యాడని అన్నారు. వృద్దులకు ,వికలాంగులకు, వితంతు వులకు ప్రతి నెల ఆసరా పెన్షన్లు ఇస్తూ ఆపద్బాంధవుడు అయ్యా డని తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వం పెన్షన్ పథకాలు కాంగ్రెస్ ,బిజెపి పార్టీలు పరి పాలించే రాష్ట్రాల్లో ఇస్తునా ్నరా అని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు.ఎన్నికలు వస్తేనే గంగిరెద్దుల పగడి వేషాలు ధరించి ప్రజలు ముందుకు వచ్చే బిజెపి, కాంగ్రెస్ పార్టీలను వచ్చే ఎన్నికల్లో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.మన సంక్షేమ కార్యక్రమాలను కాపి కొట్టి కాంగ్రెస్, బిజెపి వాళ్లు ముందుకు వస్తున్నారని,తెలంగాణ ప్రజలకు రెం డు పార్టీలు తీవ్ర ద్రోహం చేశాయని మండిపడ్డారు.ఒకే ఒక్క చాన్స్ అని కా ంగ్రెస్,డబుల్ ఇంజన్ సర్కార్‌కి అవకాశం ఇవ్వమని బిజెపి తమ గారడి మాటలతో బురిడీ కొట్టించాలని చూస్తు నా ్నరని ఆయా పార్టీల ఎత్తుగడలను తిప్పికొట్టాలని అన్నారు. 55ఏళ్లు పాలించిన కాంగ్రెస్ తెలంగాణ ప్రజలకు ఏమీ వరగబెట్టారని ప్రజలు నిలదీయాలని, 1956



హైదరాబాద్‌లో వీలినం చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందని,1969లో ఉవ్వెత్తున లేచిన తెలంగాణ ఉద్యమంలో 370మంది విద్యార్ధులను కాంగ్రెస్ పార్టీ పొట్టన పెట్టుకున్న ఘనత కాంగ్రెస్‌దేనని విమర్శించారు. కార్యక్ర మంలో ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి,శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్,ఎంపీ పసునూరి దయాకర్, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్ రాజ్‌యాదవ్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు,వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పు సంక్షేమ సభ విజయవంతం

**వరంగల్ తూర్పులో నిలిచేది..**
**గెలిచేది నన్నపునేని ఒక్కడే**
**ఎమ్మెల్యే నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి**
**వరంగల్ తూర్పు సంక్షేమ సభలో మంత్రి కేటిఆర్**
**పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్సీలు, మేయర్, కలెక్టర్లు, కమిషనర్లు, ప్రజాప్రతినిధులు**

పోచమ్మ మైదాన్,అక్టోబర్ 06, ప్రభాతవార్త

కని, విని ఎరుగని రీతిలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో శుక్రవారం నిర్వహించిన భారీ సంక్షేమ సభ విజయవంతమైంది. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా వరంగల్ మహానగరానికి చేరుకున్న మంత్రి కేటిఆర్‌కు హెలిప్యాడ్ వద్ద వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కెటిఆర్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిల్లా వరంగల్‌లోని వాకింగ్ గ్రౌండ్‌లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్షేమ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఒకేఒక్క రోజు 15072 మందికి సంక్షేమ పథకాలు అందించడం చాలా గొప్ప విషయమన్నారు. అంతేకాకుండా లబ్ధిదారులతో ఇంత గొప్పగా సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే నరేందర్‌కు ప్రత్యేక అభినందనలు



తెలిపారు. సిఎం కేసిఆర్ బిఆర్ఎస్ అంటేనే సంక్షేమమని, దేశంలోనే 4016 పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అన్నారు. 4078 మంది వికలాంగులకు కూడా పెన్షన్ అందిస్తున్నట్లుతెలిపారు. 76 ఏండ్లల్లో దళిత బంధు, రైతు బంధు ఇతర ఎన్నో పథకాలు ఇవ్వాలనే ఆలోచన గత పాలకులకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. నేడు ఏకకాలంలో దళితులకు 1100 మందికఇ దళితబంధు అలాగే అనేక సంక్షేమ పథకాలను తీసుకుంటున్న అందరికి మంత్రి కేటిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా నరేందర్ పట్టుబట్టి 2200 డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి పేదల సొంతింటి కల నిజం చేస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మైనార్టీ బంధు, బిసి బంధు, పంట నష్టం ఇలా 930 మందికి నేడు సాయం అందబోతుంది. ముఖ్యమంత్రి కేసిఆర్ పేదింటి ఆడబిడ్డలకు మేనమామలా షాదీముబారక్, కల్యాణలక్ష్మి అందిస్తు న్నారన్నారు. నేడు తూర్పు నియోజక వర్గంలో 737 మందికి కల్యాణలక్ష్మి, 44 షాదీ ముబారక్ అందిస్తు న్నామని, ఇప్పటి వరకు 13.5 లక్షల మందికి పెళ్లి సాయం అందించడం జరిగిందన్నారు. ఇల్లు కట్టుకోలేని 3000 మంది పేదలకు నేడు నియోజవర్గంలో జీఓ 58,59 ద్వారా 15072 పట్టాలు అందిస్తున్నామన్నారు. కేసిఆర్ నుంచి కొందరు భయపడుతూ పథకాలను మార్చి కొత్త పథకాలు అంటూ ముందుకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. 6 దశాబ్దాలు పాలించిన నాయకులు 24 గంటల కరెంట్ ఎందుకు ఇవ్వలేదని, సంక్షేమ పథకాలు ఎందుకు ప్రవేశ పెట్టలేదన్నారు. ఎల్లవేళలా మీలో ఒకడిగా ఉన్న మీతో ఉన్న నరేందర్ ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కరోనా టైంలో కూడా ప్రజలకు ఎంతో సేవ చేశాడు కార్పొరేటర్, మేయర్ అయి ఎమ్మెల్యే అయిండు మళ్లీ ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి అని మంత్రి కేటిఆర్ కోరారు. ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ఒక నిరుపేదకు ఇంత గొప్ప అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, తూర్పు నియోజకవర్గ ప్రజలకు సభా వేదిక సాక్షిగా పాదాభివందనం చేశారు. వరద ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ డక్ట్ నిర్మాణం చేశ్యామన్నారు. తూర్పు ప్రజలకు సేవ చేయడం తన అదృష్టమన్నారు. తనను గెలిపించిన ప్రతి ఒక్కరిని కాపాడు కుంటానన్నారు. నన్ను నమ్మిన 90 శాతం పేదలను తల దించుకునే విధంగా చేయనని, అందరి గౌరవాన్ని పెంచే విధంగా పని చేస్తానని అన్నారు. రాజకీయాల్లో తండ్రికి తగ్గ తనయుడు రామన్న ఆశీర్వాదంతో గొప్పగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. నేడు ఏక కాలంలో 15వేల మందికి లబ్ది చేకూరుడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. నియోజక వర్గానికి ఏది అడిగితే అది ఇచ్చి అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉన్న మంత్రి కెటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యవసాయశాఖాధికారి
# ఇంట్లో ఏసిబి సోదాలు

**రాములుతండాలో కలకలం**

గూడూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** చేపట్టిన సోదాలలో భాగంగా ఎసిబి సిఐ శ్యాం సుందర్ తన సిబ్బందితో వీరు నాయక్ స్వగ్రామమైన రాములు తండా లోని అతని గృహంలో కూడా శుక్ర వారం సోదాలు నిర్వ హించారు. ఎసిబి అధికారులు వెళ్లిన సమయంలో వీరునాయక్ ఇంటికి తాళం వేసి ఉండగా అతని తమ్ముడు కీర్యానాయక్ సహకారంతో అతని వద్ద ఉన్న ఇంటి తాళాలు ఉపయోగించి తలుపులు తీయించారు. అనంతరం ఇంట్లో సోదాలు చేపట్టారు. దాదాపు ఐదు గంటల పాటు ఎసిబి అధికారులు రాములతండాలోనే మకాం వేసి ఈ సోదాలు నిర్వహించారు. హన్మకొండ నూ ్యశాయంపేట ప్రాంతంలో కూడా వీరునాయక్ ఇంట్లో ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించినట్లు తెలిపారు

## అల్పాహారం పథకంతో
# మెరుగైన ఏకాగ్రత సాధ్యం

భూపాలపల్లి రూరల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:



**మొదటి పేజి తరువాయి :** ఆల్పాహార పథకం (బ్రేక్‌ఫాస్ట్) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలల్లో చదివే పిల్లలకు మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిల్లల చదువుతో పాటు వారి శ్రేయస్సుకు ఎంతో దృష్టి సారిస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీఠ వేస్తున్నారని పేర్కొన్నారు. విద్యావ్యవస్థను ఎంతో పటిష్టం చేస్తూ అనేక అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రారంభిస్తున్నారని పేర్కొన్నారు. నూతన పథకాలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందు వరుసలో ఉంటుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా నిధులు వెచ్చించి పాఠశాలల రూపురేఖలు మార్చడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, కౌన్సిలర్లు దార పూలమ్మ, హరీష్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ దొంగల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, గుడుంబా,
# అక్రమ మద్యాన్ని అరికట్టాలి

భూపాలపల్లి రూరల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి**




రాబోయే ఎన్నికల్లో గంజాయి, గుడుంబా, అక్రమ మద్యాన్ని అరికట్టాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ సూచించారు. శుక్రవారం భూపాలపల్లి పోలీసు కార్యా లయంలో పోలీస్, ఎక్సైజ్‌శాఖ అధికారులతో సమీక్ష నిర్వ హించారు. రాబోయే ఎన్నికల్లో అక్రమ మద్యాన్ని కల్లెం వేసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసే చెక్‌పోస్టుల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే సరుకును కట్టడి చేయాలని ఆదేశించారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో ఉండి ఎన్నికల్లో అక్రమ మద్యం లేకుండా చూడాలని ఆదేశించారు. అలాగే, ఎవరికైనా గంజాయి, గుడుంబా, అక్రమ మద్యం వివరాలు తెలిస్తే పోలీసులకు గానీ, ఎక్సైజ్ అధికారులకుగానీ సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వరంగల్ ఎక్సైజ్ కమిషనర్ నాగేంద్ర,జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేముల శ్రీనివాస్, భూపాలపల్లి డీఎస్పీ రాములు, కాటారం డీఎస్పీ రాంమ్మోహన్‌రెడ్డితో పాటు జిల్లా పరిధిలోని పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# క్రిమిసంహారక మందు తాగి కౌలు రైతు ఆత్మహత్య

*చిట్యాల, అక్టోబర్ 6, ప్రభాతవార్త*

మండలంలోని గిద్దె ముత్తారం గ్రామానికి చెందిన కౌలు రైతు వేముల రాజేశం(45) అప్పుల బాధ భరించలేక మానసిక వేదన గురై క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రాజేశం అదే గ్రామానికి చెందిన ఒరైతు మూడు ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నట్లు తెలిపారు. పంటల్లో దిగుబడి రాక రూ.5లక్షల అప్పు అయినట్లు తెలిపారు. దీంతో మానసిక వేదనకు గురైన రాజేష: పంట చేనులో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. గమనించిన చుట్టుపక్కల రైతులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య భాగ్యలక్ష్మి, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# లబ్ధిదారులకు త్వరలో అందనున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లు

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 6 ప్రభాతవార్త :*

మండలంలోనికొత్తపల్లి గ్రామంలో నిర్మితమైన డబుల్ బెడ్‌రూం ఇండ్లు జనగామ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి శుక్రవారం సందర్శించారు. ఇప్పటికే డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యింది. ఒకటి రెండురోజుల్లో లబ్ధిదారులు గృహప్రవేశాలు చేస్తారని వెల్లడించారు. సీఎం కేసీఆర్ అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తానని ప్రకటించడం జరిగిందన్నారు. అందులో భాగంగా మండలపరిధిలోని కొత్తపల్లి గ్రామంలో నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న ఇండ్లను ఎమ్మెల్యే రాజయన చేతుల మీదుగా త్వరలో ప్రారంభించి లబ్ధిదారులకు అందచేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేకృషి ఫలితమే ఈ ఇండ్ల మంజూరు జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌గోవిందు ఆనందం, ఉపసర్పంచ్ ముక్కెర మహేందర్, వార్డుసభ్యుడు జోగు లింగస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంబరాలు జరుపుకున్న బీఆర్ఎస్ శ్రేణులు

*తరిగొప్పుల, అక్టోబరు 6 ప్రభాతవార్త :*

జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి లైన్‌క్లియర్ కావడంతో బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం మండలకేంద్రంలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా పార్టీ మండల అధికార ప్రతినిధి చిలువేరు లింగం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పల్లాను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రతిపాదించడంతో పార్టీ కార్యకర్తల్లో నూతనోత్సహం నెలకొందన్నారు. పల్లా రాకతో జనగామ నియోజకవర్గం మరింత ప్రగతి పథంలోకి వెళ్లుతుందన్నారు. రాబోయే ఎన్నికలలో పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్ కేటీఆర్‌లకు కానుకగా ఇస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ దామెర ప్రభుదాస్, బుచ్చిరాజు యాదవ్, బెల్లంరాజు, నంద్యానాయక్, రవీందర్, తాళ్లపల్లిరాజేశ్వర్, ఎడేల్లి శ్రీనివాస్, అంకం శ్రీనివాస్, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు కానుక బతుకమ్మ చీరెలు

*తొర్రూరు రూరల్, అక్టోబర్06, ప్రభాతవార్త*

బతుకమ్మ పండుగ సందర్భంగా సిఎం కేసీఆర్ ఆడబిడ్డలకు కానుకగా చీరెలు అందిస్తున్నారని ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, జెడ్పీటిసి మంగళపల్లి శ్రీనివాస్‌లు తెలిపారు. శుక్రవారం మండలంలోని మాటేడు, వెలికట్ట, బోజ్యతండ గ్రామపంచాయతీలలో మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణలో గొప్పగా జరుపుకునే పండుగ బతుకమ్మ అని పేద, మద్యతరగతులకు తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకునే పండుగ అని అన్నారు. బతుకమ్మ పండుగను వైభవంగా జరుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 1.5కోట్ల చీరెలను మహిళలకు పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి శ్యాంసుందర్‌రెడ్డి, సర్పంచ్ వల్లపు శోభయాకయ్య, పుష్పలీల, కాలునాయక్, బత్తుల మల్లమ్మ, జనార్ధన్‌రాజు, యాకన్న, పినాకపాణి, నాగేష్, ప్రభు, అశోక్, ఉప్పలయన,యాకయ్య, రాములు, శ్రీను, వెంకట్‌రెడ్డి, వినయ్, శేఖర్, రాజు, పద్మ, రజిత, మంగ్లి, రమేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నూతన గ్రామకమిటీ ఎన్నిక

*తొర్రూరు రూరల్, అక్టోబర్06, ప్రభాతవార్త*

మండలంలోని సోమారపు కుంట తండా కాంగ్రెస్ నూతన కమిటీని కాంగ్రెస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా బానోత్ సాగర్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ కృష్ణ, కార్యదర్శిగా బానోత్ వెంకన్న, ఉపాధ్యక్షులుగా బానోత్ అనిల్, బానోత్ దేవెందర్, కోశాధికారిగా ధరావత్ గణేష్‌లు ఎన్నికయ్యారు. యూత్ కమిటీ అధ్యక్షునిగా బానోత్ అనిల్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ, కార్యదర్శిగా తిరుపతి, ఉపాధ్యక్షునిగా సునిల్, కోశాధికారిగా యాకుబ్‌లు ఎన్నికయ్యారు. మహిళ విభాగం అధ్యక్షురాలిగా బానోత్ శారధ, ప్రధాన కార్యదర్శిగా కాంతమ్మ, కార్యదర్శిగా కోమాలి, ఉపాధ్యక్షులుగా కాంతమ్మ, కోశాధికారిగా దస్లిలు ఎన్నికయ్యారు. కిసాన్‌సెల్ అధ్యక్షునిగా జాటోతు రమేష్, ఉపాధ్యక్షునిగా వీరన్నలు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కొండం ఉపేందర్‌రెడ్డి, మంగ్యానాయక్, చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

*పెద్దవంగర, అక్టోబర్06, ప్రభాతవార్త*

ఈ నెల 9న తొర్రూరులో జరిగే కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలపార్టీ కార్యాలయంలో ఎర్రబెల్లి గోపాల్‌రావు ఆధ్వర్యంలో, మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 9న తొర్రూరుకు రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కేటీఆర్ వస్తున్నందున మండలంలోని అన్నిగ్రామాల నుండి ప్రజలు భారీసంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసేదిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. అదేవిధంగా మంత్రి దయాకర్‌రావు సహకారంతో మంజూరైన పనులను వెంటనే ప్రారంభించి త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఆలయ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, పాలకుర్తి యాదగిరిరావు, నాయకులు శ్రీరామ్ సుధీర్, కేతిరెడ్డి సోమనర్సింహరెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, వెంకన్న, సంజయ్, సుధాకర్, సమ్మయ్య, జ్ఞానేశ్వరచారి, సర్పంచ్‌లు భాస్కర్, భీమా, ఎంపిటిసిలు శ్రీనివాస్, రవీందర్, వీరన్న, రైతుకోఆర్డినేటర్ శ్రీనివాస్, సోమన్న, శరబోద్దీన్, వెంకట్రామయ్య, రమేష్, సమ్మయ్య, హరీష్, రామ్మూర్తి, శ్రీనివాస్, నారాయణ, ఉపసర్పంచ్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీపై అవగాహన

*గణపురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త*

మండలంలోని ప్రజలు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ సేవలను వినియోగించుకోవాలని ఆరోగ్యశ్రీ టీం లీడర్ అనిల్ ఆరోగ్య మిత్ర పసునూటి బాలరాజు తెలిపారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గాంధీ జయంతి సందర్భంగా ఆయూష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..ఆరోగ్యశ్రీ పరిధిని ఒక్క కుటుంబానికి రెండు లక్షల నుండి 5లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ డిజిటల్ హెల్త్ కార్డులకు సంబంధించి ఆయుష్మాన్ భారత్‌లో ఈకేవైసీ చేయించుకున్న వారు మళ్లీ చేయించుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ పథకంలో 1672వ్యాధులకు చికిత్స అందించడం జరుగుతుందని భూపాలపల్లి జిల్లాలో నాలుగు హస్పిటల్స్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీకి చికిత్స అందిస్తున్నామని, మేజర్ సర్జరి అయిన గుండె, కిడ్నీలు, పక్షవాతం మొదలగు తదితర ఎంపిక చేసిన 126వ్యాధులకు సంవత్సర కాలం పాటు ఉచితంగా మందులు అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్య అధికారిణీ అనూష, రచ సిబ్బంది సుజాత, సదయ్య, వేణు, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

## -గంగారంలో ఉచిత ఆరోగ్య శిభిరం

*కాటారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త*



వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులు సూచించారు. శుక్రవారం మండలంలోని గంగారం గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రజలు అనారోగ్య సమస్యలపై శిభిరానికి రాగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించి తగు సలహాలు సూచనలు చేశారు. అదేవిధంగా విషజ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని, మంచి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ సుమన్, సిహెచ్‌ఓ నిర్మల, ఏఎన్‌ఎం మనోరమ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

## మహిళకు గాయాలు

*గూడూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త*



పట్టణ శివారులోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడగా ఆ తర్వాత ఒకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఈ రోడ్డు ప్రమాదంలో మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పస్తం వెంకటేష్ అనే యువకుడికి తల పలిగి తీవ్రగాయాలు కాగా చికిత్సకై హన్మకొండలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదే సంఘటనలో గూడూరు చిట్యాలగడ్డ ప్రాంతానికి చెందిన బొంత ఐలమ్మ అనే మహిళకు చేయి విరిగింది. బ్రాహ్మణపల్లి వైపు నుండి గూడూరుకు ద్విచక్రవాహనంపై వస్తున్న వెంకటేష్ సబ్‌స్టేషన్ సమీపంలో ఆగి ఉన్న ఆటోను ఢీకొట్టి కింద పడగా అదే సమయంలో ఆ మార్గంలో వస్తున్న ఓ వాహనం వెంకటేష్‌ను ఢీకొట్టడంతో అతని తలకు తీవ్రగాయాలైనట్లు తెలిసింది. వెంటనే అతనిని తొలుత గూడూరు సిహెచ్‌సికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుండి నర్సంపేటకు ఆ తర్వాత హన్మకొండకు తరలించి చికిత్స చేయించారు. కాగా చికిత్స పొందుతూనే వెంకటేష్ మృతి చెందినట్లు అతని కటుంబ సభ్యులు రాత్రి 10.15 గంటలకు తెలిపారు. ఇదిలా ఉండగా వెంకటేష్ ద్విచక్రవాహనం ఢీకొట్టిన ఆటోలో ఉన్న బొంత ఐలమ్మకు ఎడమ చేయి మోచేతి వద్ద విరిగిపోగా మహబూబాబాద్ తరలించి చికిత్స చేయిస్తున్నట్లు ఆమె భర్త రాములు తెలిపాడు. కాగా యువకుడి మృతి సంఘటనను ఎస్ఐ రాణాప్రతాప్ ధృవీకరించారు.

# ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

## - కమలాపూర్‌లో ఘటన

*భూపాలపల్లి రూరల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:*

భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ గ్రామంలో ఉరేసుకొని ఇదే గ్రామానికి చెందిన మూడెత్తుల దుర్గయ్య (42) ఆత్మహత్య చేసుకున్నాడు. భూపాలపల్లి ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. తన మనువరాలు అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స నిమిత్తం రూ.4 లక్షల మేర అప్పు చేశాడు. అయినప్పటికి తన మనువరాలు అనారోగ్యం క్షీణించి మృత్యువాత పడింది. దీంతో మనోవేదనకు గురైన దుర్గయ్య.. తాను చేసిన అప్పును ఎలా తీర్చాలంటూ నిత్యం ఆలోచించే వాడు. ఈ క్రమంలోనే శుక్రవారం గ్రామంలోని ఖాళీ ప్రదేశంలో గల చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆ వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఈ మేరకు మృతుడి కుమారుడు మూడెత్తుల రాజేందర్ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*చిట్యాల, అక్టోబర్ 6, ప్రభాతవార్త*

మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారు మానేరు వాగు నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. రేగొండ మండలం మడతపల్లి గ్రామానికి చెందిన సూరశాంతి కుమార్ అనే వ్యక్తి ఎలాంటి అరుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా గోపాలపురం గ్రామం వద్ద పట్టుకొని ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# 20లీటర్ల గుంబా పట్టివేత

## కేసు నమోదు

*చిట్యాల, అక్టోబర్ 6, ప్రభాతవార్త*

మండలంలోని పాశిగడ్డ తండాకు చెందిన గుగులోతు సమ్మయ్య అనే వ్యక్తి గుడుంబా తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. గ్రామానికి చెందిన సమ్మయ్య వాటర్ క్యాన్‌లో 20లీటర్ల నిషేధిత గుడుంబాను తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. గుడుంబాను స్వాధీనం చేసుకొని, అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు. దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ సురేందర్, కానిస్టేబుల్‌లు సిద్ధార్థ, ప్రశాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# కాటారం వార్త

# డ్రోన్ సహాయంతో ఎరువులు చల్లే విధానంపై క్షేత్ర ప్రదర్శన




మహాముత్తారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని రైతు వేదికలో ఆస్పరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాంలో భాగంగా సంకల్ప్ సప్తహ క్రిషి మహోత్సవం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎఫ్‌పిఓల ఏర్పాటు, ఎఫ్‌పిఓల వలన ఉపయోగాల గురించి, భూసార పరీక్షల గురించి, పిఎం కిసాన్, నానో యూరియా, డ్రోన్ స్ప్రే ఉపయోగాల గురించి వివరించారు. డ్రోన్ ద్వారా ఎరువులు, పురుగు మందులు చల్లే విధానంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎం. విజయ భాస్కర్, సేవా స్ఫూర్తి ఫౌండేషన్(పిఎం) జి.రత్నాకర్, ఎంపిపి రత్నం సుబద్ర, జడ్పీటీసీ లింగమల్ల శారధ, ఏఓ కల్వల సతీష్, ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు, ఎంపిఓ శ్రీనివాస్, మండల రైతు కన్వీనర్ మార్క రాము, ఎంపిటీసీ శ్రీపతి సురేష్, సర్పంచ్‌లు కుడుముల లక్ష్మీ, బూసి దేవేందర్, కొర్ర వినోద, జిల్లా రైతు సమితి మెంబర్ రూపా నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ అజ్మీర సుజాత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మల్హర్‌లో ఘనంగా ఓబన్న వర్ధంతి వేడుకలు

మల్హార్‌రావు, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల, కొయ్యూరు ప్రధాన సెంటర్‌లలో స్వాతంత్ర్య సమరయోధుడు, వడ్డెర బిసీ బిడ్డ ఓబన్న వర్ధంతి వేడుకలు శుక్రవారం ఒడ్డెర సంఘం, బిసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఓబన్న వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. వడ్డెర జాతి ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో సమానంగా బ్రిటీష్ వారిని ఎదురించిన ధీరుడని కొనియాడారు. ఈకార్యక్రమంలో బిసీ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జ విజయగిరి సమ్మయ్య, ఒడ్డెర సంఘం మండల అధ్యక్షులు చల్లా మహేందర్, ప్రధాన కార్యదర్శి బత్తుల కోటేష్, సమ్మయ్య, ప్రశాంత్, బాపు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు జడ్పీ ఛైర్మన్ పరామర్శ

మల్హార్‌రావు, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్లలో ఇటీవల మృతి చెందిన బండి అంకమ్మ, ఉప్పు లక్ష్మీల కుటుంబాలను పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. అధైర్యపడొద్దని అండగా ఉంటామన్నారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాఘవరెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, ఎంపిటీసీ రావుల కల్పన- మొగిలి, బూడిద సదానందం, రణధీర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## కాటారంలో ఆశాల రాస్తారోకో..

కాటారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నిరసిస్తూ ఆశా వర్కర్‌లు కాటారం మండలకేంద్రంలో శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. గత 12రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్‌లు సమస్యల పరిష్కారం కోసం నిరసిస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కరోనా కష్టకాలంలో ఎంతో సాహసం చేసి ప్రాణాలను ఫనంగా పెట్టి తమ విధులను సైతం నిర్వహించామని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్‌ల న్యాయపరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. రాస్తారోకోలో ఆశాలు రాజేశ్వరి, జయప్రద, అంజ్జు, శైలజ, సరిత తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినీలకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

-కాటారం ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్

-కస్తూరిభా పాఠశాలను ఆకస్మీక తనిఖీ చేసిన ఎంపిడిఓ

కాటారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



విద్యార్థినీలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని కాటారం ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాటారం మండలకేంద్రంలోని కస్తూరిభా బాలికల పాఠశాల, కళశాలను శుక్రవారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిష్టర్ ప్రకారం స్టోర్ రూం, వంటశాల, పిల్లల తరగతి గదులను తనిఖీ చేశారు. భోజన సదుపాయం ఎలా ఉందని విద్యార్ధినీలను అడిగి తెలుసుకున్నారు. స్కూల్ క్యాంపస్ మొత్తం కలియ తిరిగి చూశారు. మిషన్ భగీరథ వాటర్ వస్తున్నాయా అని అడిగి, శానిటేషన్, టాయిలెట్లను పరిశీలించారు. అలాగే లాస్ట్ టైం డాక్టర్ ఎప్పుడు వచ్చారో అని అడిగి తెలుసుకున్నారు. అలాగే డైలీ అటెండెన్స్ పరిశీలన చేశారు. సిబ్బంది ఎంత మంది ఉంటున్నారు..పిల్లలు సరిగా ఉంటున్నారా లేదా అని ఆరా తీశారు. సిబ్బంది నళిని,, లక్ష్మీ, టిఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి యువ మోర్చా మండల అధ్యక్షునిగా బొడ్డు శివ

కాటారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



బిజేపి యువ మోర్చా కాటారం మండల అధ్యక్షునిగా కాటారం గ్రామానికి చెందిన బొడ్డు శివ నియమితులైనట్లు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా శివ మాట్లాడుతూ..నియామకానికి సహకరించిన బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కన్నం యుగధీశ్వర్, మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, యువ మోర్చ జిల్లా అధ్యక్షుడు గొర్రె శశీధర్, బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ క్రమ శిక్షణతో, బోలపేతానికి మంథని నియోజకవర్గంలో బిజేపి గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## నీతి అయోగ్‌లో పాల్గొన్న సర్పంచ్ రాజయ్యకు సన్మానం

మహాముత్తారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని స్థంభంపల్లి సర్పంచ్ జాడీ రాజయ్యను గ్రామస్థులు శాలువాతో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ప్రధానమంత్రి ఢిల్లీలో ప్రవేశపెట్టిన నీతి అయోగ్‌లో పాల్గొన్న సందర్భంగా సర్పంచ్ రాజయ్యను సన్మానించినట్లు వారు తెలిపారు.

## శ్రీధర్‌బాబు ఇచ్చిన కోచింగ్‌తోనే ఉద్యోగులుగా ఎంపికయ్యాం..

-కానిస్టేబుల్‌గా ఎంపికైన విద్యార్థుల అభిప్రాయం

కాటారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త





మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బబాు ఏర్పాటు చేసిన కోచింగ్ సెంటర్ మూలం గానే కానిస్టేబు ల్‌గా ఎంపికయ్యా మని కాటా రం మండలంకు చెందిన యువతులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. కాటారం మండలకేంద్రంలోని సువిద్య పాఠశాలలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు 75రోజుల పాటు తమకు వివిధ సబ్జెక్టులపై శిక్షణ ఏర్పాటు చేసి తమకు మెటీరీయల్ అందజేసి ఎంతో సాయం చేశారని, శిక్షణ సమయంలో ఎన్నోసార్లు శిక్షణ శిభిరాలను సందర్శించా తమను ప్రోత్సహించడంతోనే ఉద్యోగులుగా ఎంపిక కావడం జరిగిందని సుమలత, రజితలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అంతేగాక కాటారం మండలకేంద్రంలో గ్రౌండ్ కోచింగ్ ఇచ్చి ఎంతో ఆదుకున్నారని, ప్రతి రోజు తమకు పుష్టికరమైన ఆహరమే కాకుండా ఉదయం సాయంత్రం రోజు నాలుగు గంటల పాటు శిక్షణ ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చి తమను ప్రోత్సహించి ఉద్యోగం వచ్చేలా కృషి చేసిన శాసన సభ్యులు శ్రీధర్‌బాబుకి ఎళ్లవేళలా కృతజ్ఞులుగా ఉంటామని వారు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన సుమలత, మద్రిపల్లి గ్రామానికి చెందిన రజితలు ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. ఎంపిక పట్ల స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వారికి అభినందనలు వ్యక్తం చేశారు.

## గంజాయి సేవిస్తు, సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

కాటారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన సగ్గెం వంశీ, పెద్ది నిఖిల్ స్నేహితులు. కాగా నిఖిల్ రాజు ఇంటర్మీడియట్ పూర్తి చేసి ప్రసుత్తం ఇంటి వద్ద ఖాళీగా ఉంటూ గంజాయికి అలవాటు పడి గంజాయి సరఫరా చేస్తూ సగ్గెం వంశీకి అమ్ముతుండగా కాటారం పోలీసులు శుక్రవారం పట్టుకున్నట్లు కాటారం ఎస్ఐ ఎం.అభినవ్ తెలిపారు. వారి వద్ద నుండి 180గ్రాముల బరువు గల గంజాయి, రెండు మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి ఇద్దరు నేరస్థులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ అభినవ్ మాట్లాడుతూ..ఎవరైనా గంజాయి సేవించడం గానీ లేదా సరఫరా చేయడం గానీ చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# కేయూ విద్యార్థిసంఘాల జేపీసీ ఆధ్వర్యంలో కేటీఆర్‌కు వినతి

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 6 ప్రభాతవార్త :**

కేయూలో పీహెచ్‌డీ ఫలితాల్లో జరిగిన అవినీతి, ప్రతిభ గల విద్యార్థులకుజరిగిన నష్టాన్ని పూర్తి నివేదికతో మడికొండ ఐటీ పార్కులో మంత్రి కేటీఆర్‌ను కలిసి వినతిపత్రంను విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి చేసి పీహెచ్‌డీ సీట్లు అమ్ముకున్న విసీ ప్రొ.రమేష్, రిజిస్ట్రార్ శ్రీనివాసరావులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రతిభగల విద్యార్థులకు పీహెచ్‌డీ రెండవ జాబితా లేదా సూపర్ న్యూమరి కోట కింద ప్రతిభ గల విద్యార్థులకు సీట్లు కేటాయించి న్యాయం చేయాలని విద్యార్థి జేఏసీ నేతలు కోరారు. అనంతరం విద్యార్థులపై జరిగిన దాడికి ప్రభుత్వం తరుపున పార్టీ తరుపున విద్యార్థులకు క్షమాపణ చెప్పారు. విద్యార్థులు పెట్టిన డిమాండ్లకు సానకూలంగా కేటీఆర్ స్పందించి మాట్లాడుతూ ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి, సెక్రటరీ వాకాటి కరుణ ఇంకా ఉన్నతాధికారులతో కమిటీ వేసి వారం రోజుల్లో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేసి అవినీతి చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.



కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి, జేఏసీ అద్యక్షులు డా.మందా వీరస్వామి, జేఏసీ నాయకులు గుగులోతు రాజునాయక్, మెడ రంజిత్, బొట్ల మనోహర్, ఎండి.పాషా, మాచర్ల రాంబాబు, అంకిల్ల శంకర్, అరెగంటి నాగరాజు, కెతపాక ప్రసాద్, ప్రశాంత్, నాగరాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.




## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**పరకాల,ప్రభాతవార్త**

మహిళలు తమకు ఉన్నటువంటి నైపుణ్యంతో అన్ని రంగాల్లో రానించి ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ చైర్మన్ సోదా అనిత అన్నారు.గురువారం 10వ వార్డు కౌన్సిలర్ పనులు లావణ్య రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలో మధారం కాలనీలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి,ఎమ్మెలే య చల్లా ధర్మారెడ్డి సహకారంతో 9,10,11,20,21వార్డులకు మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.కుట్టు మిషన్ కేంద్రం ద్వారా మహిళలు శిక్షణను పొంది తమ కాళ్లపై తాము నిలబడి కుటుంబానికి అండగా నిలవాలన్నారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి జయపాల్‌రెడ్డి,ఇంచార్జీ రామమంచ,మానస,ట్రైనర్ జిల్లెల్ల,రమ్య,సంఘవి,మహిళలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా గెలిపించండి, అభివృద్ధి చేస్తా

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణరావు కన్నాయిగూడెం మండలంలో పర్యటించారు. ఈ కార్యక్రమం భారాస మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో చేపట్టారు. మండలంలోని ఏటూరు గ్రామం నుండి చింతగూడెం, సింగారం, బుట్టాగూడెం, ముప్పనపల్లి, గూరేవుల, గ్రామాల మీదుగా కన్నాయిగూడెం మండల కేంద్రం వరకు దాదాపు 500 మందితో బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లోని ప్రజలను కలుస్తూ వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ భారత రాష్ట్ర సమితి కారు గుర్తుకి ఓటు వేసి ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బేడ నాగజ్యోతిని గెలిపించాలని నినాదాలు చేసుకుంటూ ర్యాలీ చేపట్టారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశంలో ములుగు జిల్లా పరిషత్ చైర్మన్, భారాస ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి కన్నాయిగూడెం మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మండలంలోని ప్రజలు భారాస పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని అన్నారు. ఈ ప్రాంతంలో ఉద్యమ కుటుంబంలో పుట్టిన పేద బిడ్డను పేద ప్రజల కష్ట సుఖాలు తెలుసని, అలాగే నియోజకవర్గంలోని పేద ప్రజలందరికీ పక్కా గృహాలు కట్టించేదాకా తను సొంత ఇల్లు నిర్మించుకోనని మండల ప్రజలతో వాగ్దానం చేశారు. అనంతరం



బుట్టాయిగూడెం, ముప్పనపల్లె, తుపాకులగూడెంలకు చెందిన 100 మంది భారాసా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ములుగు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణరావు, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, రైతుబంధు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పళ్ళ బుచ్చయ్య, భారాస మండల ప్రధాన కార్యదర్శి పూజారి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సిలుముల రాంబాబు, యూత్ అధ్యక్షులు అశోక్, ములుగు జిల్లా కోఆప్షన్ సభ్యురాలు వలియాబి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సునార్కని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళిత బిడ్డలకు ఎన్ని ఇల్లు కట్టించావ్

**పరకాల,ప్రభాతవార్త**



పరకాలలో దళిత బిడ్డలకు ఎన్ని ఇల్లు కట్టించావని కూల్చడం తప ్ప కట్టింది లేదని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డ ్డని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి విమర్శించారు.గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.మహంకాళి తల్లిసాక్షిగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పతనం ఖాయమని ఆగ్రహం వ ్యక్తం చేశారు.పట్టణంలో మహంకాళిగుడి ప్రాంతంలో కాంప్లెక్స్ నిర్మిస్తామని ధర్మారెడ్డి మోర వంశస్థులతో పత్రిక ప్రకటన ఇప్పించారని తెలిపారు.ప్రకటనను పరకాల బిడ్డగా స్వాగలిస్తున్నానని అన్నారు.ఆ నిరా ్మణానికి ఎన్ని నిధులు విడుదల చేశావో నిర్మాణం ఎప్పుడు జరుగుతుందో తెలుపాలని డిమాండ్ చేశారు.పట్టణంలో అంబేద్కర్ దళిత కాలనీ ప్రాంతంలో రోడ్డునిర్మాణానికి ఇండ్లను తొలగించి ఇప్పటివరకు దళిత బిడ్డలకు ఎన్ని ఇల్లు కట్టించారో తెలుపాలని డిమాండ్ చేశారు.మోర వంశస్తుల తాను సర్పంచ్‌గా ఉన్న సమయంలోకాలనీకి రెండు దారులు నిర్మించానని వారి కోసం ఎమ్మెల్యే చల్లా ఎటువంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారో తెలపాలని,ఇప్పటి వరకు మాయమాటలతో దళితులనుమోసం చేస్తునే ఉన్నావని ఆ మహంకాళి సాక్షిగా నీ పతనం తప్పదని హెచ్చరించారు.బిజెపి నాయకులు మంద రామేశ్వర్‌రాము తదితరులు ఉన్నారు.

## కొలువు కానిస్టేబుల్ లక్ష్యం ఐపీఎస్

**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :**

మండల కేంద్రం మానసపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దైనంపల్లి ప్రకాష్ ఇటీవల ప్రకటించిన తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు ఫలితాలలో ఫైర్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. 200ల మార్కులకు గాను 121 మార్కులు సాధించాడు. ప్రస్తుతం ప్రకాష్ నిజమాబాద్‌లోని తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంటిగ్రేటెడ్ చదువుతున్నారు. డ్రాపౌట్ అయిన నన్ను మా గురువు అయిన కొయ్యాడ మల్లయ్య టీచర్ చేరదీసి ఏటూరునాగారం జడ్పీహెచ్ఎస్‌లో చేర్పించడం వలన నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానని, ఐపీఎస్ సాధించడమే నా లక్ష్యమని ప్రకాష్ ప్రభాతవార్తకు తెలిపాడు. తల్లిదండ్రులు లేకపోయినా, మొక్కవోని ధైర్యంతో మల్లయ్య టీచర్స్ గౌడెన్స్‌తో చదువు కొనసాగించానని ప్రకాష్ తెలిపారు. ఈ విజయం పట్ల మల్లయ్య టీచర్, అలాగే వారి బంధువుల సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారని, వారి సోదరుడు దైనంపల్లి ప్రవీణ్ తెలియజేశారు.



## ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వడానికి ఉత్తర్వులపట్ల హర్షం

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 6 ప్రభాతవార్త :**

ఇతర రాష్ట్రాలలో జాతీయ విద్యాసంస్థలలో చదువుకునే బీసీ విద్యార్థులకు ప్రతి సంవత్సరం రెండులక్షల రూపాయల ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వడానికి ఉత్తర్వులుజారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కు బీసీ జాక్‌రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునారి శేషు కృతజ్ఞతలు తెలియచేస్తూ హర్షం వ్యక్తంచేశారు. యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డా.శేషు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలలో జాతీయ విద్యా సంస్థలైన ఐఐటీ,ఎన్ఐటీ ఐఐఎం ట్రిబుల్ ఐటీ బిట్స్ లాంటి 200ఎంపిక చేసిన విద్యాసంస్థలలో చదువుకునే బీసీ విద్యార్థులకు సంవత్సరానికి రెండులక్షల రూపాయల ఫిజు చెల్లించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం అని అలాగే రాష్ట్రంలో కూడా ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న బీసీ విద్యార్థులకు ర్యాంకుతో సంబందం లేకుండా పూర్తి ఫీజులు చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ చదివే బీసీ విద్యార్థులకు ఎంసెట్‌లో పదివేల లోపు ర్యాంకు నిబంధనను తొలగించి ఇంజనీరింగ్‌లో సీటు పొందిన ప్రతీ బీసీ విద్యార్థికి ఫీజులు ప్రభుత్వమే చెల్లించాలని విజ్ఞప్తిచేశారు.



# మల్లూరు వాగులో వందశాతం సబ్సిడితో 1.35లక్షల రొయ్య పిల్లల విడుదల

## -ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ గిరిజనుల మత్స్యకారులకు మరింత ఉపాధి

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**

మత్స్య సంపదకు ఏజెన్సీ ప్రాంతం కేరాఫ్ అడ్రస్‌గా మారనుంది. మంగపేట మండలంలోని నర్సింహసాగర్ గ్రామ పంచాయితీలో మల్లూరు మంచినీటి రొయ్యలును వదలడం జరిగిందన్నారు. మార్కెట్లలో మంచి డిమాండ్ ఉండే మంచినీటి రొయ్యలను పెంచాలని ప్రభుత్వం సంకల్పిందన్నారు. ఇందులో భాగంగా చేపలతో పాటు మంగపేట మండలంలోని నర్సింహసాగర్ గ్రామపరిధిలో గల మల్లూరు వాగులో మంచి నీటి రొయ్యల్ని వదలడం జరిగిందన్నారు. కొమురం ప్రభాకర్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక మత్స్య సంపదను మరింత బలోపేతం చేస్తుందన్నారు. మత్స్య సంపదకు ఏజెన్సీ ప్రాంతం కేరాఫ్ అడ్రస్‌గా మారనుందన్నారు. 5వ షెడ్యూల్ ఏరియాలో పేసా చట్టం ద్వారా మత్స్య సంఘాలు ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం ద్వారా 100శాతం రాయితీతో ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ గిరిజన మత్స్య కారులకు ప్రభుత్వం మరింత ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఇందులో భాగంగానే చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎఫ్ఓ రమేష్, నర్సింహా సాగర్ సొసైటి అధ్యక్షులు ఎట్టి పాపారావు, సభ్యులు వేణుగోపాల్, రాజు, రామకృష్ణ, ముసలయ్య, నాగయ్య, ఆకాష్, రాము, సారయ్య, మత్స్య సిబ్బంది మౌనిక, కృష్ణ పేసా మొబి లైజర్ జీగట శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మండల అభివృద్ధిపై చర్చకు సిద్ధం

**-అభివృద్ధికి మారుపేరు ఎమ్మెల్యే పెద్ది**

**-అవగాహన లేక కాంగ్రెస్ నాయకుల చేతకాని మాటలు**

**-మండల పార్టీ కన్వీనర్ కంది హెచ్చరిక**



చెన్నారావుపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మండల అభివృద్ధి ఎవరి హాయంలో జరిగిందో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు.ఈ మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఓటమి భయంతోనే ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేస్తున్నారంటూ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేసిన వాఖ్యాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మారుపేరుగా నిలుస్తున్నాడు అన్నారు.అలాంటి వ్యక్తి పై ఇష్టానుసారంగా వాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.మండలంలోని అన్ని గ్రామాల్లో లింక్ రోడ్లు, మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులు, బిటి రోడ్ల రైతు వేదికల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యేదేనని అన్నారు. శంకుస్థాపనలు చేసిన చేయకున్న అభివృద్ధి లక్ష్యమన్నారు.జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. మీలాగా మాటిచ్చి తప్పించుకునే వ్యక్తిత్వం కాదన్నారు. ఎన్నికల్లో ఓడిపోయి నాలుగేళ్ల ప్రజలకు దూరంగా ఉన్న మీరు ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో పాదయాత్రల పేరుతో కొత్త నాటకం ఆడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో పెద్దికి ఎవరూ ఊహించని మెజార్టీ మండల ప్రజలు అందివ్వబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జెడ్పిటిసి జున్ను తుల రాంరెడ్డి, యువ నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి, ఎంపిటిసిలు దారావతు శ్రీను, గుండాల మహేందర్, గట్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక స్వేచ్ఛ పై కేంద్రం ప్రభుత్వ దాడిని ఖండించండి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్**




నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త

పత్రిక స్వేచ్ఛ పై కేంద్రం ప్రభుత్వ దాడిని ఖండించండి అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు.శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆలిండియా కమిటీ పిలుపులో భాగంగా వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో యార ప్రశాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ,వైఖరిని ఖండించాలని ఆయన అన్నారు.న్యూస్ క్లిక్ పోర్టల్ కార్యాలయంపై అందులో పని చేస్తున్న 47 మంది జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసులు దాడులకు పాల్పడిన తీరు చాలా దురదృష్టకరమని ఆయన అన్నారు.అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ బావ ప్రకటన స్వసంత్రం పై జరుగుతున్న దాడిని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఖండిస్తుందని ఆయన అన్నారు.అంతేకాకుండా కఠినమైన ఉప చట్టం కింద కేసులను నమోదు చేస్తామని భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుంది.బిజెపి పాలనలో ప్రజాస్వామ్య సంస్థలు నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతరేక చర్యలను ఇప్పటికైనా మానుకోవాలని లేని యెడల వచ్చే ఎన్నికలలో బిజెపి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తిరుపతి, నితిన్, వినోద్, శివమణి, కిషోర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామైక్య సంఘం భవన నిర్మాణ పనులు ప్రారంభం



చెన్నారావుపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని ఎల్లాయగూడెం గ్రామంలో సుభాష్ గ్రామైక్య సంఘం భవన నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి.ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహకారంతో రూపాయలు 15 లక్షలు మంజూరు కాగా అట్టి నిర్మాణ పనులను జడ్పిటిసి సభ్యులు బానోతు పత్తి నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంద జయ జనార్ధన్, ఉప సర్పంచ్ కందికొండ విజయ్ కుమార్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎదురబోయిన సాంబయ్య, రఘు, మంచాల వెంకటేశ్వర్లు, టేకుల స్వామి, బోడ మాణిక్య తండా సర్పంచ్ ఆనంద్ నాయక్, రామలింగ, రవికుమార్, బోడవాళ్య, గ్రామ సంఘం అధ్యక్షులు పూలమ్మ, విలేజ్ ఆర్గనైజేషన్ నాగరాణి, సంఘ లీడర్లు పాల్గొన్నారు.

**పాత ముగ్దుంపురంలో....**

మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామైక్య సంఘం భవన నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి.ఈ మేరకు గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్య భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శంశోద్దీన్, సీసీ మహేందర్, వివోఏ రమాదేవి, వివో అధ్యక్షురాలు సిద్ధ లక్ష్మి, మాజీ సర్పంచ్ పల్లకొండ హైమ,మాజీ ఉప సర్పంచ్ బండారు సత్యం, ములక ఐలయ్య, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ సుంకరి రాజు, కరోబార్ సాంబయ్య, నంపెల్లి వీరమల్లు, ఆకుల కవిత, వేములపల్లి సరోజన, మంచిక అనిత, ననుమాన కవిత తదితరులు పాల్గొన్నారు.

## 24వ వార్డులో బస్తీ దావఖానను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీ 24వ వార్డులో నర్సంపేట అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి 24వ వార్డులో గల బస్తీ దావఖానకు తను కేటాయించిన నిధులతో బిల్డింగ్ పూర్తి అయినందున శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజినీ కిషన్ వార్డ్ కౌన్సిలర్ దార్ల రమాదేవిలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్మెంట్ డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రకాష్, మున్సిపల్ కౌన్సిలర్లు, డాక్టర్ నాగరాణి, నీల సంజీవరావు, మరియారాణి, బాలు నాయక్, సునీత, అశాలు, మరియు వార్డు ప్రజలందరూ పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని నాగుర్లపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధన శాఖ వరంగల్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వంచనైనది.ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కందిగొండ రజిత రాజహంస, ఉపసర్పంచ్ తనుగుల రవీందర్ ప్రారంభించారు. అ శిబిరంనకు పశువైద్యాధికారులు డాక్టర్ వింధ్య, పివిసి డాక్టర్ మంజీలాల్, విఎఎస్, పివిసి చెన్నారావుపేట వైద్య సేవలు అంది చాంచారు. ఈ శిబిరంనకు జెవిఒ సత్యనారాయణ, గోపాలమిత్ర సూపర్వైజర్ ఎండి జహంగీర్, అన్వేష్, వార్డు మెంబర్లు నిమ్మల అనిత అశోక్, సాధుల ముత్తులింగం, ఎం.మహేందర్, బుర్రి సరోజన, గోపాలమిత్రులు పి.సురేందర్, సిహెచ్.ప్రసాద్, పశుమిత్రులు పుష్పలత పాల్గొన్నారు.ఈ శిబిరానికి 36 పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి పశువులకు ఉచితంగా మందులు పంపిణీ చేయనైనది.పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్ఎఫ్ కార్యాలయ భూమి పూజలు

నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త



ఎస్ఎల్ఎఫ్ కార్యాలయ భూమి పూజలు శుక్రవారం నిర్వహించారు. నర్సంపేట పట్టణం యందు 24వ వార్డు సమీపంలో ప్రభుత్వ స్థలాలలో స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు కౌన్సిలర్ దార్ల రమాదేవి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా నగరపురపాలక చైర్మన్ గుంటి రజినీ కిషన్ పాల్గొని భూమి పూజలు నిర్వహించి మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధిలో కీలక అధికార పాత్ర పోషిస్తున్న వారు మీటింగులకు అనేక చోట్ల ఇబ్బందిలకు గురికావడం స్థానిక ఎమ్మెల్యే గుర్తించి కార్యాలయం ఏర్పాటు సంతోషం వ్యక్తపరుస్తూ అభివృద్ధిలో పలు సూచనలు తెలియజేశారు. తదుపరి 24వ వార్డు ప్రజలకు తెలంగాణ బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు పద్మ, శ్రీదేవి, కీర్తి రెడ్డి, గుంటి కిషన్, సారంగపాణి, దుష్యంత్‌రెడ్డి, 17,18,21,23,24 వార్డులో గల ఎస్ఎల్ఎఫ్ వివోలు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త

నర్సంపేట మండలంలోని రాజుపేట గ్రామంలో దొంతి మాధవరెడ్డి సమక్షంలో మాజీ సర్పంచ్ నూనె నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ నూనె లక్ష్మి, మాజీ బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తడక శ్రీనివాస్ మరియు వీరితోపాటు 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారందరికీ మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గడ్డం సుశీలకు కలాం ఫౌండేషన్ నివాళులు

**105 ఏళ్లు బ్రతికిన మాతృమూర్తి**

**ఫౌండేషన్ అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్**

**కలాం ఫౌండేషన్ ఆర్గనైజర్ పెండ్యాల సలేంద్రం**



*ములుగు, అక్టోబర్ 6, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన చిందు హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు మాతృమూర్తి గడ్డం సుశీల (105) ఇటీవల మరణించగా శుక్రవారం దశదిన కర్మ జరిగింది. ఈ కార్య క్రమానికి హాజరైన కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆర్గనైజర్ పెండ్యాల సలేంద్రం సుశీల చిత్రపటానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్వర్ అహ్మద్ మాట్లాడుతూ సుశీలమ్మ ఆరుగురు కుమార్తెలు, ఆరుగురు కుమారులకు జన్మనిచ్చి వారిని ప్రబుద్ధులను చేశారని, ఆమె జన్మ ధన్యమైందని ఆయన తెలిపారు. చిందు హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా తమ కులం అభ్యున్నతికి కృషి చేయడమే గాక అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలను చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే పలు సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములవుతూ సమాజ హితం కోసం కృషి చేస్తున్నారని సర్వర్ అహ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు కొత్తపల్లి ఆనందం, సుశీల కుటుంబ సభ్యులు గడ్డం సింహాద్రి, గడ్డం నరహరి, గడ్డం శ్రీహరి, గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా అంగన్వాడీ కేంద్రం...పట్టించుకోని అధికారులు



*చెన్నారావుపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త*

అంగన్వాడి కేంద్రం ప్రమాదకరంగా మారిన దుస్థితి మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నెలకొంది.స్థానిక సొసైటీ గోదాం పక్కనే అంగన్వాడి కేంద్రం ఉందన్నారు.ఇట్టి కేంద్రంలో నిత్యం చిన్నారులు బాలింతలు గర్భిణీ స్త్రీలకు తగిన సేవలు అందిస్తుంటారు.ప్రస్తుతం ఈ భవనం శిథిలావస్థకు చేరుకుందన్నారు.ఎప్పుడైనా కూలిపోయే పరిస్థితి నెలకొంది అన్నారు.కేంద్రం పాడైపోయిన అటు అధికారులు కానీ ఇటు ప్రజాప్రతినిధి గానీ పట్టించుకోవడం లేదన్నారు.

**నూతన భవనం మంజూరు చేయాలి....**

తక్షణమే ప్రభుత్వం నూతన భవనం మంజూరు చేయాలని మాజీ సైనికుడు చింతకింది శివకృష్ణ, సిపిఎం నాయకులు పరికి మధుకర్‌లు అన్నారు.ఈ మేరకు అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు పక్కా భవనాల మాదిరిగానే అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు నిర్మించాలన్నారు.పెను ప్రమాదం జరగకముందే నివారణ చర్యలు చేపట్టాలన్నారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.వీరి వెంట గొల్లపల్లి స్వామి, అనుమాండ్ల రాజు, మరియు బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకే నా జీవితం అంకితం




*ఖానాపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త*

ప్రజా సేవకే నా జీవితం అంకితమని గుండాల మధన్ కుమార్ అన్నారు.గుండాలకే మా మద్దతు శబదం చేసి చెప్పిన ముదిరాజ్ సంఘాలు.కదిలిన కుల సంఘాలు అడుగడుగునా డాక్టర్ గుండాల మదన్ కుమార్‌కు ప్రజలు అశీర్వదించారు.5వ రోజు విజయవంతంగా కొనచీసాగుతున్న ప్రజా ఆశీర్వదయాత్ర.అశోక్‌నగర్, బుధరావుపేట, మంగళవారి పేట, ధర్మరావుపేట, ఖానాపురంలో ప్రజా ఆశీర్వదయాత్ర. ముదిరాజ్,గౌడ, యాదవ, రజక, పెరిక, మేర, పద్మశాలి, ఎస్టీ ,అంబేద్కర్ సంఘాలు అన్ని కుల సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుండాల మదన్ కుమార్ మాట్లాడుతూ మీ బిడ్డగా నన్ను ఇంత ఘనంగా ఆశీర్వదిస్తున్న మీ అందరికీ రుణపడి ఉంటాను.మాట తప్పను మడమ తిప్పకుండా ప్రాణం ఉన్నంతవరకు మీ అందరి సేవకై సేవకుడినై పని చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి మాసానీ రమేష్, నియోజకవర్గ బాధ్యులు జిల్లా కార్యదర్శి బుర్రి సాగర్, 07 తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ పుష్పితలయ, ఒంటరి రాములు, తనుగుల శ్రీకాంత్, ముదిరాజ్ సంఘ అధ్యక్షులు సాట్ల యాకయ్య, ముదిరాజ్, గొల్ల లక్ష్మీనారాయణ. ముదిరాజ్ మురారి ముదిరాజ్, రవి ముదిరాజ్, రామచంద్ర ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, మధుసూదన్ ముదిరాజ్, యాదగిరి, లక్ష్మణ్ ముదిరాజ్, ప్రణయ్ ముదిరాజ్, బన్నీ, బానోతు భాను, చందు, బానోతు విజయ్, భిక్షపతి రెడ్డి, వాగ్ధాత్ యాకూబ్, బాదావత్ యాకరా స్వామి, ప్రణయ్ యాదవ్, హరీష్, వెండి కుమార్, ఈరెల్లి నగేష్, మంచాల వెంకన్న. లలిత తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎవరు అధైర్యపడవద్దు

**-ప్రతి రైతును అదుకుంటాము**

*దుగ్గొండి, అక్టోబర్ 6, ప్రభాతవార్త*

అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు.మండల కేంద్రం మల్లపల్లి గ్రామంలో అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చిలో కురిసిన భారీ వర్షాలకు రైతుల పంటలు నష్టపరిహారం ఎకరానికి 10 వేల రూపాయలు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు.దేశంలో ఎక్కడలేని విధంగా పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తున్నాడన్నారు. ప్రతి రైతును అదుకుంటామన్నారు.ఎవరు అధైర్యపడవద్దన్నారు.19 వేల 35 మంది రైతులకు 2 కోట్ల 15 లక్షలు చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, రైతలు మండల సమన్వయ సమితి కన్వీనర్ తోకల నర్సింహారెడ్డి, సర్పంచ్‌లు కొర్ర మధు, ఇట్టబోయిన స్వామి, మండల వ్యవసాయ అధికారి దయాకర్, బైరి రమణారెడ్డి, మేర్గు రాంబాబు, ముప్పారపు ఎర్రయ్య, చందు గౌడ్, పల్లాటి కేశవ రెడ్డి, ఏఈవో రాజేష్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ములుగు వార్త

# తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దు

**ఫుడ్ పాయిజన్ అవాస్తవం**

**వైరల్ ఫీవర్స్ రావడం జరిగింది**

**టిఎంఆర్‌జేసి ప్రిన్సిపాల్ వందన**



**వెంకటాపూర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కారణంగా ఆసుపత్రిలో చేరారనేది అవాస్తవమని, విద్యార్థులకు వైరల్ పీవర్ రావడంతో ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ములుగు, వెంకటాపూర్ మైనార్టీ రెసిడెన్సియల్ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ వందన తెలిపారు. విష జ్వరాలు రావడంతో విద్యార్థులను ఆసుపత్రిలో చేర్పించగా కొంత మంది ఫుడ్ పాయిజన్ జరిగిందని పేర్కొంటున్నారని, ఇది అవాస్తమని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అందరు బాగానే ఉన్నారని ఆమె తెలిపారు.

# బిక్షాటన చేసిన వంట కార్మికులు

**అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీ**

**రూ. 10 వేలు వేతనం చెల్లించాలి**

**ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బండి నర్సయ్య**



**ములుగు, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో చేపట్టిన వంట కార్మికులు సమ్మె శుక్రవారం నాటికి 17వ రోజుకు చేరింది. మధ్యాహ్న భోజన కార్మికులు ములుగులో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం వద్ద నిలబడి నిరసన వ్యక్తం చేశారు. అలాగే ములుగు పట్టణంలో వారు బిక్షాటన చేసి వినూత్న రీతిలో తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య మాట్లాడుతూ పెంచిన వేతనాలు ఇంత వరకు ఖాతాల్లో జమ కాలేదని అన్నారు. అల్పాహారం అందిస్తున్నందున కనీస వేతనం రూ. 10 వేలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంట కార్మికులు, ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

# రగ్బీలో కస్తూరిబా విద్యార్థుల ప్రతిభ

*నల్లబెల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త*



ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన రగ్బి క్రీడల్లో నల్లబెల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం బాలికలు జూనియర్ విభాగంలో ప్రతిభ కనబరిచారు.జూనియర్ విభాగంలో మానస, స్రవంతి,లు జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో వారిని పాఠశాల ప్రత్యేక అధికారి సునీత అభినందించారు.వీరి వెంట పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే నాకు ఇష్టం నా కర్తవ్యం: ఎమ్మెల్యే పెద్ది

### -ఉద్యానవన కేంద్రానికి శంకుస్థాపన చేసిన పెద్ది

*నల్లబెల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త*



ప్రజాసేవే నాకు ఇష్టం ప్రజలకు నిరంతరం సేవ చేయడమే నా కర్తవ్యమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పునరుద్ఘాటించారు. మండలంలోని కన్నరావుపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరి చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ యూనివర్శిటీకి సంబంధించిన ఉద్యానవన పరిశోధన కేంద్ర నిర్మాణ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ముందుగా నల్లబెల్లి మండల కేంద్రం నుండి కన్నరావుపేట గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక సర్పంచ్ తంగెళ్ల నిర్మల రవీందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ గతంలో నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పనిచేసిన మహానుభావులు నియోజకవర్గాన్ని ఎంత అభివృద్ధి చేశారో తాను ఎమ్మెల్యే అయిన తర్వాత అనధికారంలో నియోజకవర్గం ఎంత అభివృద్ధి అయిందో పునరాలోచించుకోవాలని ఆయన కోరారు. ఇప్పటివరకు రాజకీయంగా, వ్యక్తిగతంగా, ఏ వ్యక్తి దూషించలేదని అలాంటిది నా నైజం కాదని పెద్ది పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఉమ్మడి జిల్లా నాయకత్వానికి నన్ను ముందుంచి ఆశీర్వదించిన ప్రజల రుణాన్ని ఏనాడు తీర్చుకోలేదని అన్నారు. నర్సంపేట నియోజకవర్గానికి మెడికల్ కాలేజ్, ఉద్యానవన పరిశోధన కేంద్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేయడం అభిందనీయమన్నారు. వీటికి సహకరించిన మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని ప్రతి ఇల్లు ఇంట్లో వ్యక్తులు తాను జెడ్పిటిసిగా పోటీ చేసినప్పుడు నాకు రాజకీయంగా ఎలాంటి తోడు లేకున్నా మేమున్నామంటూ సొంత బిడ్డలా ఆశీర్వదించి గెలిపించిన నా మండల ప్రజలకు శిరస్సు వంచి ప్రార్థిస్తున్నానన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం తన బాధ్యతని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షులు మార్నేని రవీందర్ రావు, జెడ్పిటిసి, జెట్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి, ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, తాసీల్దార్ రాజేష్, వౌస్ ఎంపీపీ గాందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ రావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, జిల్లా, డివిజన్, మండల వ్యవసాయ శాఖ అధికారులు, పార్టీ క్లస్టర్ ఇంచార్జిలు, నాయకులు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

*పరకాల,ప్రభాతవార్త*



పరకాల పట్టణ ప్రజలకు మరింత మెరుగైన పౌర సేవలు అందించేందుకు రూ.4.8కోట్ల వ్యయంతో అత్యాధునిక హంగులతో పరకాల పురపాలక సంఘ కార్యాలయాన్నినిర్మించినట్లు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. భవన నిర్మాణ పనులకు గురువారం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ నెల 9న మంత్రి కేటీఆర్చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సిద్దం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యాధునిక మౌలిక సదుపాయాల కల్పన దిశగానిర్మాణం శరవేగంగా కొనసాగతుందన్నారు. కార్యక్రమంలో చైరమ్న్ సోద అనిత, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో సహకార బ్యాంకు సేవలు

### -బ్యాంకు సేవలను సద్వినియోగపరచుకోవాలి -ఎమ్మెల్యే పెద్ది

*నల్లబెల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త*



రైతులకు అందుబాటులో సహకార బ్యాంకు సేవలు అందించడం హర్షనీయమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నల్లబెల్లి మండల కేంద్రంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వరంగల్కు సంబంధించిన బ్యాంకు బ్రాంచ్ని ఎమ్మెల్యే పెద్ది ప్రారంభించారు. అనంతరం నల్లబెల్లి పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ నల్లబెల్లి, దుగ్గొండి మండలాలకు సంబంధించిన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్, బ్రాంచ్ మండల కేంద్రంలో భవనాన్ని నిర్మించి ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. అనంతరం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షులు మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ అన్నదాతలకు అందుబాటులో ఉన్న సహకార బ్యాంకును రైతులు సద్వినియోగపరచుకొని రుణాలతో పాటు అధికంగా ఫిక్స్ డిపాజిట్లు, ఖాతాలను పెంచుకొని బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీఈవో చిన్నారావు, జనరల్ మేనేజర్ శ్రీధర్, ఓడిసిఎంఎస్ అధ్యక్షులు గుగులోతు రామస్వామి నాయక్, డీజీఎంలు రాజశేఖర్, కూర్య నాయక్, జెడ్పిటిసి, జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి, ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్, వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, స్థానిక సీఈవో మొగిలి, డైరెక్టర్లు, సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు, రైతు సమన్వయ సమితి సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాస్కెట్‌బాల్ గేమ్‌లో రాష్ట్రస్థాయికి ఎంపిక మోడల్‌స్కూల్ విద్యార్థినిలు

*కురవి, అక్టోబర్06, ప్రభాతవార్త*



ఈ నెల 5న హన్మకొండలోని ఎల్.బి జూనియర్ కళాశాలలో జరిగిన పోటీల్లో మండలం లోని నేరడ మోడల్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విదార్థినిలు ఎం.పావని, ఎం.శిరీష, బి.కళ్యాణిలు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్, ఫిజికల్డైరెక్టర్ సురేష్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీలను అభినందించారు. ఇలాంటి విజయాలు మరెన్నో సాదించాలని వారు ఆకాంక్షించారు.

## పత్తి కొనుగోలు షెడ్యూల్‌ను ప్రణాళిక బద్ధంగా రూపొందించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

*భూపాలపల్లి రూరల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:*



జిల్లాలో పత్తి పంట పారదర్శకంగా బయోమెట్రిక్ విధానం ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ప్రగతి భవన్లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రాబోయే సీజన్లో బయోమెట్రిక్ విధానం ద్వారా మద్దతూ ధరపై పత్తి కొనుగోళు ప్రక్రియ జరుగుతుందన్నారు. ప్రస్తుత వానాకాలంలో జిల్లాలోని 95 వేల ఎకరాలలో పత్తి సాగు చేశారని, మనకు దాదాపు 8 లక్షల క్వింటాళ్లన పత్తి దిగుబడి జరుగుతుందన్నారు. పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి రైతులకు రైతు వేదికల కేంద్రంగా అవగాహన కలిగించాలని బ్యాంకు పాస్ పుస్తకాలకు ఆధార్ అనుసంధానం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అధికారులు జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు, జిల్లా మార్కెటింగ్ అధికారి కనుక శేఖర్, వ్యవసాయశాఖ అధికారి విజయభాస్కర్ పాల్గొన్నారు.

## సకల సౌకర్యాలతో ప్రభుత్వ ఆసుపత్రి

### - జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా

*భూపాలపల్లి రూరల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:*



జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి బ్లడ్ ప్లేట్‌లేట్స్ వేరు చేసే యంత్రం, పేషంట్ సహాయకులు వేచి ఉండే గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వా ఆసుపత్రుల్లో అవసరమైన అన్ని వసతులు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. పల్లెల్లో, పట్టణాల్లో కార్పోరేట్ స్థాయిలో మెరుగైన వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతీ ఆసుపత్రిలో అవసరమైన అన్ని పరికరాలను సమకూర్చడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో సర్కారు దావాఖానకు వెళ్లద్దనే భావనలో చాలా మంది ఉండేవారని, కానీ ప్రస్తుతం ఏ చిన్న రోగమైనా.. పెద్ద రోగమైనా వస్తే సర్కారు దావాఖానానే ముందుగా గుర్తుకు వస్తుందని స్పష్టం చేశారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*దోర్నకల్, అక్టోబర్06, ప్రభాతవార్త*



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను రాష్ట్రప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి దాసరి మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికులు చెవ్వులల్లో పువ్వులు, కాలిప్లేట్లతో వినూత్నంగా నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం గతంలో ఇచ్చిన మామిలను నెరవేర్చాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా ఇద్వా జిల్లా అధ్యక్షురాలు కవిత, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సరోజ, అంగన్వాడీ జిల్లా నాయకురాలు సంధ్యలు వారికి మద్ధతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, పద్మ, లక్ష్మి, దేవిక, దుర్గ, మైబి, నాగమ్మ, ఉపేంద్ర, పద్మ, సీతమ్మ, శ్రీదేవి, భద్రకాళి, సరోజన, అనిత, వెంకటరమణ, నాగుల్‌మీరా, ఉపేందర్, సుశీల, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల రాజతంత్రం కుతంత్రాలకు కాలం చెల్లింది

..ఏడాదికి 300కోట్లు ఎక్కడ ఎలా ఇచ్చావ్ కేటీఆర్
..అంతా అభివృద్ధి చేశావ్ కదా ఇంకేం చేయడానికి వస్తున్నావ్
..చేసిన అభివృద్ధి పనులనే ఎన్ని సార్లు ప్రారంభిస్తావ్
..చేయడానికి నీకు లేకపోయినా చూడడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు
..బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



*వరంగల్ అక్టోబర్ 05 (ప్రభాతవార్త):*

కల్వకుంట్ల కటుంభం ఇప్పటివరకు ప్రయోగం చేసిన రాజతంత్రం కుతంత్రాలకు తెలంగాణలో కాలం చెల్లిపోయిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అభివృద్ధి పనులను ప్రారంభించడానికి ఐటి పురపాలక శాఖ మంత్రి వస్తున్న సందర్భంగా వరంగల్ తూర్పు బిజెపి కార్యాలయంలో గురువారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ మందికి పుట్టిన పిల్లలని మాకు పుట్టినట్లు నీ అయ్యా ప్రచారం చేసారు కదా మరి ఎవరికీ పుట్టిన పిల్లల్ని ఇప్పుడు నీకు పుట్టినట్లు చెప్పడానికి వరంగల్ కు వస్తున్నావ అని ప్రశ్నించారు. ఆయుష్మాన్ భారత్ పథకం ఆన్లైన్ అప్లికేషన్లలో మోడీ ఫోటోలు తీసి కేసీఆర్ ఫోటోలు పెట్టుకున్న నిన్న ఏమనాలో నీ విజ్ఞతకే వదిలేస్తున్నాం అన్నారు. గ్రేటర్ వరంగల్ నువ్వునీ అయ్యా రాష్ట్ర ఖజానా నుండి ఎక్కడ అభివృద్ధి చేసారో నగర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్రూమ్స్ పంచడానికి వస్తున్నావ్ కదా అని బెడ్రూమ్స్ గత ప్రభుత్వాలు పేద ప్రజలకు పట్టాలు ఇచ్చిండ వాళ్ళ దగ్గర నుండి లాక్కొని బిఆర్ఎస్ కార్యకర్తలకు పంచడానికి వస్తున్నావా అని అన్నారు. తూర్పు ఎమ్మెల్యే మాటలు నమ్మి గతంలో ప్రారంభించిన వాటినే తిరిగి ప్రారంభించి నవ్వుల పాలు అయ్యావు, ఇప్పుడు పేద ప్రజలకు ఇచ్చిన పట్టాలను లాక్కొని నీ కార్యకర్తలకు నాయకులకు పంచడానికి వస్తున్నావ్, ప్రజలు తిరబడి కొడుతారని హెచ్చరించారు. అభివృద్ధి అంటే పసుపు బోర్డు, జాతీయ రహదారులు, వందే భరత్ రైళ్లు, ట్రైబల్ యూనివర్సిటీ లాంటివని అన్నారు. కాంట్రాక్టుల కోసం కార్యకర్తల కోసం కుటుంభం సభ్యులకోసం మిషన్ భగీరథ, కాళేశ్వరం, హరితహారం, దళిత బంధు లాటి సంక్షేమ పథకాలు కావని అన్నారు. పదేండ్లుగా రాష్ట్రంలో నువ్వు నీ అయ్యా చెప్పిన మోసపూరిత మాటలు, నీ ఎమ్మెల్యే ఎంపీలు మంత్రులు చెప్పే దొంగ మాటలు నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరని అన్నారు. దేశం ఎలా అభివృద్ధి అవుతుందో అలాగే రాష్ట్ర కూడా అభివృద్ధి చెందాలంటే కారును కాంగ్రెస్ ను బూస్థాపితం చేయాలనీ రాష్ట్ర ప్రజనీకానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, నాయకులు వన్నాల వెంకటరమణ, జలగం రంజిత్, ఆడెపు వెంకటేష్, బైరి మురళీకృష్ణ, మహిళా నాయకులు బండి సుజాత, మరియు డివిజన్ అధ్యక్షులు సోషల్ మీడియా కన్వీనర్, సీనియర్ నాయకుల, వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీలకు రాజ్యాధికారం కావాలి

*భీమదేవరపల్లి అక్టోబర్ 05 (ప్రభాతవార్త):*



దేశ వ్యాప్తంగా బీసీలకు రాజ్యాధికారం జనాభా ప్రాతిపదికన ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘ నియోజకవర్గం పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. గురు వారం మండల పరిధిలో చైతన్య యాత్ర నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై చైతన్యత నిర్వహిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో కల్పించాలని హరికృష్ణ ఆధ్వర్యంలో 30 ఏళ్లుగా ఢిల్లీ వేదికగా పోరాటాలు చేయడం అయినా బీసీలకు అన్యాయం జరుగుతుందని దేశవ్యాప్తంగా జనాభా లెక్కల ప్రకారం కులగణాలు చేస్తే 140 కోట్ల జనాభాలో 70 కోట్ల జనం బీసీలే ఉంటారని మోడీ ప్రభుత్వం అగ్రవర్ణాలకు భయపడి బిల్లు కుల గణ చేయడం లేదని ఆగ్రహించారు. తెలంగాన రాష్ట్రంలో కెసిఆర్ సమగ్ర సర్వే ద్వారా కులగన నిర్వహించి సమగ్ర సర్వే ను సేకరించి గోప్యంగా ఉంచడం బీసీలను అనగా తొక్కడమని అన్నారు. మన ఓటు మనమే వేసుకోవాలని మన అభ్యర్థిని మనమే గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులైన రాజేష్ సతీష్ తదితరులు పాల్గొని చైతన్య యాత్రను విజయవంతం చేశారు.

## నారా భువనేశ్వరిని కలిసిన
# వరంగల్ టీడీపీ నాయకులు

*వరంగల్ అక్టోబర్ 05 (ప్రభాతవార్త):*



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి శ్రీమతి నారా భువనేశ్వరిని గురువారం వరంగల్ జిల్లా టీడీపీ రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్ ఆధ్వర్యంలో కలిసి సంఘీభావం తెలిపారు. బాబు యోగక్షేమాల అడిగి తెలుసుకోని తాము చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు మద్దతుగా తెలంగాణలో చేస్తున్న నిరసన కార్యక్రమాలు మౌన దీక్షలు వాటి వివరాలను వివరించారు. ఈ సందర్భంగా చిలువేరు రవిందర్ మాట్లాడుతూ తెలంగాణలో పార్టీ నాయకత్వం కార్యకర్తలు నాయకులు వీరితో పాటుగా మేధావి వర్గం మహిళా లోకం ప్రజా సంఘాలు అందరు కూడా చంద్రబాబు నాయుడికి మద్దతుగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు బాసటగా నిలుస్తున్నారని అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు చేసిన దీక్షలకు అన్ని వర్గాల వారు మద్దతిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ టీడీపీ పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు గుల్లేపల్లి ఆనంద్, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పెరుగు ఆత్మారాం, రాష్ట్ర చేనేత విభాగం రాష్ట్ర నాయకులు రేఖ మల్ల మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# గృహ నిర్బంధంలో రాహత్ పర్వీన్

..ముందస్తు అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం
..మైనారిటీ ప్రధాన కార్యదర్శి రాహత్ పర్వీన్

*వరంగల్ అక్టోబర్ 06 (ప్రభాతవార్త):*



గ్రేటర్ వరంగల్ మహానగరానికి అభివృద్ధి పనుల శంఖు స్థాపనలకు భారీరంగ సభలకు వచ్చిన రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ దృష్ట్యా నగరంలోని 11వ డివిజన్ కు సంబంధించిన రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి రాహత్ పర్వీన్, ఇతర నాయకులను ముందస్తు గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా రాహత్ పర్వీన్ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు వస్తే ప్రతి పక్షాల నాయకులను అరెస్ట్ చేయడం కెసిఆర్ పాలనలోనే చెల్లుతుందని, అభివృద్ధి చేసింది నిజమే అయితే ప్రజలే రక్షణగా ఉంటారు రని అభివృద్ధి బూటకం కనుకనే ప్రతి పక్షాలు ఎక్కడ నిల దీస్తారో అని అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన వారిలో మొహమ్మద్ ఖాజా పాషా గ్రేటర్ వరంగల్ సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, మొహమ్మద్ జమీరుద్దీన్ డిస్టిక్ మైనారిటీ వైస్ చైర్మన్, సయ్యద్ అఖ్తర్ అలీ గ్రేటర్ వరంగల్ సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, జన్ను ప్రుధ్వి, సయ్యద్ ఇసాక్ మహమ్మద్ రిజ్వాన్, తదితరులు ఉన్నారు.

వరంగల్ వార్త

## డాక్టర్ మధుసూదన్‌కు
# అభినందనల వెల్లువ

*వరంగల్ అక్టోబర్ 05 (ప్రభాతవార్త):*



పదోన్నతి పై భూపాలపల్లి వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నియమితులైన వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ప్రోగ్రామ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న డాక్టర్ చల్లా మధుసూదన్ ను వరంగల్ జిల్లా టిఎన్జీవోస్ పక్షాన జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు అందరూ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ప్రోగ్రాం ఆఫీసర్ గా పని చేస్తూ పై అధికారులు వన్ననలు పొందిన డాక్టర్ చల్లా మధుసూదన్ పదోన్నతిపై భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా వెళ్లడం సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షులు మురళీధర్ రెడ్డి, గద్దల రాజు, సిటీ అధ్యక్షులు వెలిశాల రాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి వంగ రవీందర్, త్రివేణి, రామకృష్ణ, పాలకుర్తి మధు, మెడికల్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు మాడిశెట్టి శ్రీనివాస్, రజనీకాంత్, విద్యాసాగర్ రెడ్డి, రాధిక, పృథ్వి, రాజన కుమార్, ఆఫీస్ సూపరింటెండెంట్ వేణుగోపాల్, సంగెం యూనిట్ అధ్యక్షులు కిరణ్ కుమార్, కుమార్, శ్రీకాంత్, విజయ్, సుదర్శన్, గౌస్, షమీమ్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ

*భీమదేవరపల్లి అక్టోబర్ 05 (ప్రభాతవార్త):*



బతుకమ్మ చీరల క్రీడా సామాగ్రిని ప్రజా ప్రతి నిధుల చేతుల మీదుగా వంపిణీ చేశారు. గురువారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎల్ భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జెడ్పిటిసి వంగ రవి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలకు కెసిఆర్ అన్నగా బతుకమ్మ చీరను కానుకగా పంపిణీ చేస్తున్నారని కొనియాడారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయస్థాయికి క్రీడాకారులు ఎదగాలని ఒక స్ఫూర్తితో ప్రతి గ్రామ క్రీడా సామాగ్రిని అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్ రా జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు మండల సురేందర్ జిల్లా కోఆప్షన్ సభ్యుల అధ్యక్షులు పరిపుద్దీన్ ఎంపీటీసీలు వివిధ గ్రామాల సరంచులు గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గూడూరులో ఎమ్మెల్యే పర్యటన

*గూడూరు, అక్టోబర్ 6, (ప్రభాతవార్త*

మానుకోట ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఈనెల 7న గూడూరు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్ తెలిపారు. మండలంలోని తాళ్లపాటితండా, నాయకపల్లి, దామరవంచ, చక్రుతండా, మర్రిమిట్ల, క గ్రెచక్రుతండా, సీతానాగారం, భూపతిపేట, చిర్రకుంటతండా, గాజులగట్టు, గుండెంగ, తేజావత్‌రాంసింగ్‌తండా గ్రామపంచాయతీల పరిధిలో బిటిరోడ్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు. మండలానికి చెందిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని సురేందర్ కోరారు.




# ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

**- రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులకు శిక్షణ**

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :* ఎన్నికల నిర్వహణకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, సుహాసినిలతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సంబంధిత సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో ఎన్నికల విధులకు సంబంధించి శాఖల వారీగా కమిటీలు, ప్రత్యేక నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో పోలింగ్‌కేంద్రాల వారిగా సెక్టోరల్ అధికారులు ప్రతీ పోలింగ్ కేంద్రాన్ని తనిఖీచేసి కావాల్సిన వసతులు, సౌకర్యాలు సరిగా ఉన్నాయో లేవో తనిఖీ చేసుకోవాలని, పోలింగ్ కేంద్రంలో దివ్యాంగ ఓటరుల కోసం ర్యాంపు, తాగునీరు, విద్యుత్, ఫర్నీచర్ తదితర మౌళిక సదుపాయాలు సరిగా ఉన్నాయా తనిఖీ చేయాలన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్, మీడియా రూమ్ సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో అనుమతుల మంజూరు, చెక్‌పోస్టుల ఏర్పాటు, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులను అందుబాటులో ఉంచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ షెడ్యూల్ వచ్చిన తరువాత సిబ్బంది పకడ్బందీగా ఎన్నికల విధులలో చేరాలని నామినేసన్ ప్రక్రియ నుంచి అభ్యర్థుల యొక్క వ్యయ ప్రణాళికకు పరిశీలనకు కమిటీలను సిద్ధం చేసుకోవాలన్నారు. మొబైల్‌స్క్వాడ్, ట్రాన్స్‌పోర్టేషన్, చెక్‌పోస్ట్స్, సీజింగ్, సర్వేలైన్స్ కెమెరాస్‌సిస్టం, మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్ తదితర అంశాలను రూట్ మ్యాప్ వేసుకుని సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. కమిటీల వారిగా ఎన్నికల మాస్టర్ ట్రేడర్స్‌తో సంబంధిత సిబ్బందికి ప్రతీ విషయంలో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ శిక్షణ తరగతులలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, రిటర్నింగ్ అధికారులు మురళీకృష్ణ, రామ్మూర్తి, సహాయ రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, మాస్టర్ ట్రేనర్స్, ఎన్నికల తహసీల్దార్లు, ఎతేశాంఅలీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఏఐటీయుసీ కార్మిక గర్జనను జయప్రదం చేయండి

*జఫర్‌గడ్, అక్టోబరు 6 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలో ఏఐటీయుసీ భవన నిర్మాణ కార్మికులు హమాలీ కార్మికులతో కార్మికగర్జన గోడపత్రికను విడుదల చేయడం జరిగిందని ఏఐటీయుసీ జిల్లా నాయకులు జువారి రమేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8న ఆదివారం జిల్లాకేంద్రంలోని ప్రెస్టన్ గ్రౌండ్‌లో జరుగుతున్న కార్మిక గర్జన సభను జిల్లాలో ఉన్న హమాలీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## సిద్ధేశ్వరుని హుండీ లెక్కింపు ఆదాయం రూ.2.62లక్షలు

*బచ్చన్నపేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :*



మండలంలోని పుణ్యక్షేత్రమైన కొడ్వటూరు సిద్ధేశ్వరస్వామి హుండీ లెక్కింపును శుక్రవారం జరిపారు. ఈసందర్భంగా కొడ్వటూరులోని దేవస్థానం ఆవరణలో పర్యవేక్షణ అధికారి బి.సుమతి, కార్యనిర్వహణ అధికారి చిందం వంశీ, దేవస్థానం ప్రధాన అర్చకులు వైఎం ఓం నమఃశ్శివాయ ఆధ్వర్యంలో హుండీ లెక్కించగా రూ.2,62,453 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖబడ్దార్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి..

**- ప్రధాని మోడీని విమర్శించేస్థాయి లేదు**

*తరిగొప్పుల, అక్టోబరు 6 ప్రభాతవార్త :* ప్రధానమంత్రి మోడీని విమర్శించేంత స్థాయి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి లేదని బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాల ప్రారంభోత్సవంలో ముత్తిరెడ్డి ప్రధాని మోడీపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మీ అవినీతితో టికెట్ దక్కలేదనే నిరాశ ఆక్కసుతో మోడీ అభివృద్ధి పాలనపై విషం కక్కుతున్నారని, తొమ్మిదేళ్ల పాలనలో నియోజకవర్గ ప్రజలను పట్టించుకోలేదని, మండలానికి నలుగురు బినామీలను ఏర్పాటు చేసుకుని అవినీతి భూకబ్జాల భాగోతం ప్రతీ ఒక్కరికి తెలిసిందేనని విమర్శించారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణలోని 32జిల్లాల్లో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ మూడు జిల్లాల్లో అభివృద్ధి చెందాయని, ఖజానా మొత్తం మూడు జిల్లాలకు మరల్చుకుంటుంటే జనగామ అభివృద్ధి గురించి ఎమ్మెల్యేగా ఎన్నడూ అసెంబ్లీలో ప్రశ్నించిన పాపాన పోలేదని అన్నారు. జనగామ నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందనడానికి నీ చేతకాని అసమర్థ పాలనే నిదర్శనమని ఎద్దేవా చేశారు. మోడీ చేస్తున్న దేశాభివృద్ధిని చూసి ప్రపంచ దేశాలు స్వాగతిస్తున్న తరుణంలో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలుచేయడం సరికాదని, ఇకపై మోడీనే గాని బీజేపీ కార్యకర్తలను విమర్శిస్తే తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు. సమావేశంలో ఎడెల్లి రాంనర్సింహారెడ్డి, రాంబ్రహ్మచారి, రాజునాయక్, కొన్నెరాజు, తలకొక్కుల శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## కొత్త ఎపిక్ నంబరు స్లిప్పుల అందచేత

*బచ్చన్నపేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :*



మండలంలో గతంలో ఓటరు గుర్తింపు కార్డులపై ఉన్న ఎపిక్ నంబర్లు మార్పు చేసినట్లు దానికి సంబంధించిన స్లిప్పులను బీఎల్‌వోలు ఓటర్లకు అందించడం జరుగుతుందని తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల బీఎల్‌వోలు సంబంధిత నోటీసులను ఓటర్లకు అందించడం జరుగుతుందన్నారు. అందులో పాత కార్డు నంబరు, కొత్తకార్డు నంబరు ముద్రించడం జరిగిందన్నారు. కొత్త ఎపిక్ కార్డు నంబర్లలోనే గుర్తింపు కార్డు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఓటరు జాబితాలో సైతం కొత్త ఎపిక్ నంబర్ ఉంటుందన్నారు. బీఎల్‌వోలు త్వరగా అందరికి అందించాలన్నారు. ఆమెవెంట ఆంధ్రయ్య, సీనియర్ అసిస్టెంట్ సుమన్, సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్లకొండ జడ్పీపాఠశాలలో అల్పాహార పథకం ప్రారంభించిన కలెక్టర్

*జనగామ రూరల్, అక్టోబరు 6 ప్రభాతవార్త :*



జనగామ మండలం వడ్లకొండ గ్రామంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం అల్పాహార పథకంను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకం అన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం పిల్లలకు రుచికరమైన అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే మన ఊరు మనబడి ద్వారా గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా తయారుచేయడం జరిగిందని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు అత్యుత్తమ శిక్షణ ఇస్తూ పిల్లలకు విద్యను అందింపటకు వివిధ పథకాలు శిక్షణలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యాసంస్కరణలు జిల్లాలో చేపట్టిన కార్యక్రమాల ద్వారా సోషల్ ఫోరం టాలెంట్ టెస్టులో మన జిల్లా రెండవ స్థానంలో నిలిచిందన్నారు. అంతకుముందు కలెక్టర్ ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ప్రారంభించి విద్యార్థులతో కలిసి ముచ్చటిస్తూ అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుహాసిని, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, సీపీవో ఇస్మాయిల్, స్థానిక సర్పంచ్ బొల్లం శారద తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్‌పార్టీ ఇంటింటి ప్రచారం

*తరిగొప్పుల, అక్టోబరు 6 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాన్ని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం బొంతగట్టు నాగారం, బొత్తల పర్రె, జాలుబాయితండా, భోజ్యతండా, మాన్సింగ్‌తండా, వెంకట్‌తండా, బంజేరుపల్లి, అంకుషాపూర్, సోలిపూర్ గ్రామాలలో కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీ పథకాలపై ఇంటింటి ప్రచార చేపట్టారు. ఈసందర్భంగా ప్రతాప్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సోనియాగాంధీ ఇచ్చిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కల్లబొల్లి మాటలతో నమ్మించి గద్దెనెక్కిన కేసీఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇస్తానని, దళితులకు మూడు ఎకరాల భూమి తదితర హామీలతో పదేళ్లుగా ప్రజలను మోసం చేశారన్నారు .ఎక్కడ చూసినా గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు కనబడుతున్నాయని, ప్రజాసంక్షేమం కేవలం కాంగ్రెస్‌పార్టీకే సాధ్యం అన్నారు. ఉచిత, సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేలు అవినీతితో లక్షలకోట్లు దండుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, నియోజకవర్గాన్ని అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయని స్థానికేతరులు ఓటుకోసం వస్తే తరిమి తరిమి కొట్టాలన్నారు. స్థానికుడైన తనను రాబోయే ఎన్నికల్లోభారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కొమ్మూరి సమక్షంలో రెండువందలమంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు చేరారు. సమావేశంలో వగలబోయిన యాదగిరి, యాకూబ్, బైకాని బాలరాజు, కత్తుల సాయిరెడ్డి, వేముల సత్యనారాయణ, కంచ రాములు, గంగం నర్సింహారెడ్డి, ఇంద్రారెడ్డి, లూకా, శివకుమార్, మహేందర్‌రెడ్డి, రాజేందర్, వీరన్న, ఐలయ్య, అరుణ్‌రెడ్డి, ఉషాకిరణ్ పాల్గొన్నారు.

## జిల్లా మత్స్య పారిశ్రామిక డైరెక్టర్‌గా తుపాకుల సంపత్

*జనగామ టౌన్, అక్టోబరు 6 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని ఎస్ఎంఆర్ గార్డెన్‌లో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు జిల్లా ఫిషర్‌మెన్ ఆఫీసర్ నాగులు, జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య, శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో మత్స్య పారిశ్రామిక జిల్లా చీఫ్ ప్రమోటర్‌గా నీల రాజు, అదేవిధంగా తరిగొప్పుల మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన తుపాకుల సంపత్ జిల్లా ప్రమోటర్‌గా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా సంపత్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ముదిరాజ్ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియ చేశారు. తరిగొప్పుల ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు సుంకరి నరసింహులు, చిలువేరి సంపత్, తుపాకుల సత్తయ్య పాల్గొన్నారు.

# స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఫైర్ ఇంజన్ వచ్చింది

**-మండల ప్రజలు సహకరించాలి**

**- డీఎఫ్‌వో జయకృష్ణ**



స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 6 ప్రభాతవార్త : డివిజన్‌పరిధిలోని శివునిపల్లి గ్రామ గెస్ట్‌హౌజ్‌లో నూతన అగ్నిమాపక కేంద్రాన్ని యాదాద్రి డివిజన్ ఫైర్ ఆఫీసర్ పి.జయకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రం మొత్తంలో 18వర్చువల్‌గా నూతన ఫైర్‌స్టేషన్లను శుక్రవారం హోంశాఖ మంత్రి మహ్మద్ అలీ ప్రారంభించారని తెలిపారు. అందులో భాగంగా శివునిపల్లిలో తాను ప్రారంభించడం జరిగిందన్నారు. వాస్తవానికి జనగామ, పాలకుర్తి డివిజన్లలో ఫైర్‌స్టేషన్‌లు ఉన్నాయని, స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌పరిధిలో ప్రమాదం జరిగినప్పుడు పాలకుర్తి నుంచి ఘన్‌పూర్, జఫర్‌గడ్, చిల్పూర్‌కు అగ్నిమాపక వాహనం చేరుకునే సరికి ఈలోపు జరగాల్సిన నష్టం జరిగిపోయేదన్నారు. అందుకే స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గడ్, చిల్పూర్ మండలాలకు అందుబాటులో ఉండడానికి ఈ ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్ర విపత్తు స్పందన దళం ఎస్‌డీఆర్‌ఎఫ్‌ను కూడా రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 26న అందుబాటులోకి తీసుకరావడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే 39క్విక్ రెస్పాన్స్ వెహికిల్‌సర్వీసు త్వరలో అందుబాటులోకి వస్తుందన్నారు. 46మంది ఫైర్‌స్టేషన్ ఆఫీసర్లను రాష్ట్ర ప్రభుత్వం నియమించిందని తెలిపారు. ఎక్కడైనా అగ్నిప్రమాదం జరిగితే ఫైర్‌స్టేషన్ నంబర్ 8712695344కు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నెంబర్ 8712685346కు వెంటనే సమాచారం అందిస్తే త్వరితగతిన అగ్నిప్రమాదం నివారించవచ్చునని ఆయన తెలియచేశారు. ఫైర్‌స్టేషన్ త్వరితగతిన ఏర్పాటు చేయడానికి సహకరించిన ఎమ్మెలేయ రాజయ్య, జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, శివునిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శికి గ్రామపంచాయతీ సిబ్బందికి, విద్యుత్‌శాఖ వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి మాట్లాడుతూ డివిజన్‌కేంద్రంలో ఫైర్‌స్టేషన్ ఏర్పడడానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఎంతో కృషి చేశారన్నారు. మూడు మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్, వార్డుసభ్యుడు బూర్ల విష్ణు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, మార్కెట్ వైస్‌చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, ఎడీఎఫ్‌వో వి.అశోక్, ఎస్‌ఎఫ్‌ఓలు మధుకర్, సిహెచ్.శ్రీరాములు, సాయి, దీపక్, సోయబుల్లా, లీడింగ్ ఫైర్‌మెన్ సైదయ్య, లింగయ్య, డ్రైవర్ ఆపరేటర్ శేఖర్, టి.మధు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం అల్పాహార పథకం ప్రారంభం

పాలకుర్తి, అక్టోబరు 6 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాఠశాలలోని విద్యార్థులకు అందించే అల్పాహార పథకాన్ని శుక్రవారం మండలంలోని వావిలాల ఉన్నత పాఠవాలలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకోసం సీఎం కేసీఆర్ చేపట్టిన అద్భుత కార్యక్రమం అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. చిరుధాన్యాలతో తయారుచేసిన బ్రేక్‌పాస్ట్ వారంలోని ఆరురోజులు వివిధ రకాలుగా మెను ప్రకారం బడి విద్యార్థులకు అందించబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమ్యునిటి మొబిలైజేషన్ అధికారి బి.నరసింహారావు, సర్పంచ్ గంటపద్మ భాస్కర్, ఎంపీటీసీ నల్లపు మౌనిక అశోక్, జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.మదార్, డీపీవో రంగాచారి, మహత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్, తహసీల్దార్ వెంకటేశం, ఎంపీడీవో అశోక్‌కుమార్, ఎస్ఎం చైర్మన్‌లు శీలా లింగయ్య, కుమార్, హెచ్‌ఎంలు నర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విస్నూర్‌లో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

పాలకుర్తి, అక్టోబరు 6 ప్రభాతవార్త :



మండలంలోని విస్నూర్ గ్రామంలో జిల్లా పశుగణాబివృద్ధి సంస్థ పశుసంర్థక శాక ఆధ్వర్యంలో ఉచిత గర్బకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని జిల్ల పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ వి.రఘుబాబు, సర్పంచ్ యాకయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మాటూరి యాకయ్య, మాజీ సర్పంచ్ అడ్డూరి మాధవరావు ప్రారంభించారు. ఈసందర్భంగా రఘుబాబు పాడి రైతులకు పశుగ్రాసాల పెంపకం, దూడల పెంపకం తదితర వివరాల గురించి రైతులకు వివరించారు. శిబిరంలో 69పాడి పశువులకు గర్బకోశ వ్యాధులకు చికిత్స చేసి మందులు పంపిణీచ ఏశారు. డాక్టర్ ఎం.శశాంక్‌రెడ్డి, డాక్టర కర్ణాకర్‌రెడ్డి, ఎ.రాఘవరావు, గోపాలమిత్ర సూపర్‌వైజర్ వై.రాజేశ్వర్‌రావు, గోపాల మిత్రలు ఆర్.సమ్మయ్య, సిహెచ్.సమ్మయ్య, వెంకటయ్య, మధుమోహన్, సంధ్య, అనిత, సంధ్యారాణి, రజిత, రాజేశ్వరి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన చల్లా దంపతులు



స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 6 ప్రభాతవార్త : మండలంలోని తాటికొండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మహిళలందరికి ఉచితంగా బతుకమ్మ పండుగ కానుకగా అందిస్తున్న బతుకమ్మచీరలను చల్లా దంపతులైన గ్రామసర్పంచ్ చల్లా ఉమాదేవి, వైస్ ఎంపీపీ చల్లాసుధీర్‌రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నిమతాల పండుగలను గౌరవిస్తూ బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరలు, క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్లకు, రంజాన్‌సందర్భంగా ముస్లింలకు గిఫ్ట్‌ప్యాకెట్లను ప్రతీ సంవత్సరం అందచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాకరాములు, వార్డుసభ్యులు ఉమ్మగోని రమ, మారపాక రేణుక, దామెర ఉపేంద్ర, బర్మరాజయ్య, ఎడమ లావణ్య, కోఆప్సన్‌సభ్యులు బేతి మంజుల, పంచాయతీ కార్యదర్శి జెల్లెల్ల శేఖర్, మహిళ సంఘం వీఓఏలు ఉమ్మగోని సుమతి, అక్కనపల్లి సరిత, డీలర్లు నలిమెల ఎల్లయ్య, ప్రతాపగిరి కొమురయ్య, గ్రామ కారోబార్ అలీ, బిల్‌కలెక్టర్ పోకల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**-చాగల్లులో..:** మండలంలోని చాగల్లు గ్రామంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి బతుకమ్మచీరలను పంపిణీచేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశ్విన్‌కుమార్, ఉపసర్పంచ్ పొన్న రజిత రాజేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కనకం గణేష్, పార్టీ మండల అధ్యక్షుడు అన్నెపు ఐలయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు చేపూరి ప్రభాకర్, గ్రామ యూత్ అధ్యక్షుడు పొన్న రాజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

### వైభవంగా శ్రీసోమేశ్వర ఆలయంలో ఆరుద్రోత్సవం

**- 108లీటర్ల ఆవుపాలతో ఏకాదశ రుద్రాభిషేకం**

పాలకుర్తి, అక్టోబరు 6 ప్రభాతవార్త :



శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం ఆరుద్ర నక్షత్రం పురస్కరించు కుని ఆరుద్రోత్సవం కార్యక్రమం మేళతాళాలు, అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 7.30గంటల వరకు ఏకాదశ రుద్రాభిషేకం ఆవుపాలు 108లీటర్లతో అభిషేకం, గర్భాలయ దీపోత్సవం, పుష్పాలంకరణ, విశేష నీరాజనములు, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ వైభవంగా నిర్వహించారు. ఈ ఆరుద్రోత్సవం కార్యక్రమం భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. శ్రీరామదాసు భజన మండలి ఆధ్వర్యంలో 15గ్రామాల నుంచి తరలివచ్చిన భజన బృందాలు భజన బృందాలచే నిర్వహించిన భజనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, అర్చకులు, ధర్మకర్తలు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### పెద్దమడూరు గ్రామంనుంచి బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు

పాలకుర్తి, అక్టోబరు 6 ప్రభాతవార్త :



మండలంలోని పెద్ద మడూరు గ్రామానికిచెందిన ఎంపీటీసీ పానుగంటి గిరి ఆధ్వరయంలో శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ నుంచి వార్డు సభ్యుడు, యూత్ నాయకులు, కార్యకర్తలు, యూత్‌నాయకులు, మంత్రి దయాకర్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌నుంచి బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరార. ఈసందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువాలుకప్పి ఆహ్వానించారు. పార్టీలోచేరిన వారిలో వార్డుమెంబర్ మునుగొండ యాదమ్మ మల్లయ్య, మండల యూత్‌నాయకులు మునిగొండ శ్రీనివాస్, మునిగె జలెందర్, గోకారపు యాకన్న, ఇక్కుర్తిరాజు, మునుగొండ పెద్దమల్లయ్య, అబ్బయ్య, అశోక్, పెరిగ కోటేశ్, గణేష్, బత్తిని గణేష్, గోకారపు భరత్ శారద, కలమ్మ, జోగు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నారెడినడ సంజీవరెడ్డి, కిషోర్‌కుమార్,పానుగంటి కృష్ణ, బానోతు నవీన్, కొండయ్య, రాములు, సోమయ్య, శంకర్, శ్రీను, పవన్ తదితరులు పాల్గొన్నారు.

### బాధితులను పరామర్శించిన ఎర్రబెల్లి ఉషా

దేవరుప్పుల, అక్టోబరు 6 ప్రభాతవార్త : మండలంలోని నీర్మాల గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ ఝాన్సీ రెడ్డి సంకల్పయాత్ర సభలో గురువారం రాత్రి కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకుల మధ్యజరిగిన ఘర్షణలో బీఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇంటి మల్లారెడ్డి, ఉద్యమకారుడు మేడ చిరంజీవిలకు గాయాలు కాగా, జిల్లాకేంద్రంలోని ఆస్పత్రిలో చికిత్సపొందుతుండగా శుక్రవారం ఎర్రబెల్లి దయాకర్‌రావు ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు వారిని కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, జిల్లానాయకులు పల్లాసుందర్‌రాంరెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న, మేకపోతుల ఆంజనేయులు, ధరావత్‌రామ్‌సింగ్, గడ్డంరాజు, కొత్త జలంధర్‌రెడ్డి, కుతాటి నర్సింహులు, వంగ అర్జున్, నరినసంహులు, సోమనర్సయ్య, నవీన్, దయాకర్, రోషాలు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**భూపాలపల్లి, అక్టోబర్06, (ప్రభాతవార్త)**

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపికయినట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న జరిగిన జిల్లా స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచిన 30 క్రీడాకారులను సెప్టెంబర్ 30న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ గ్రౌండ్‌లో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించటం జరిగిందన్నారు. ఈ పోటీలలో అండర్ 16 బాలికల విభాగంలో 3 వేల మీటర్ల వాక్ రేస్ పోటీలలో శ్రీపతి స్ఫూర్తి బంగారు పతకం, అండర్ 18 విభాగంలో 800 మీటర్ల పరుగుపందెంలో బానోతు వినోద్ బంగారు పతకం సాధించారని వెల్లడించారు. ఈనెల 15 నుండి 17వరకు 34వ జూనియర్ అథ్లెటిక్స్ జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్ర స్థాయి పతకాలను సాధించిన శ్రీపతి స్ఫూర్తి, బానోత్ వినోద్‌లు పాల్గొంటారని తెలిపారు. జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి ఇద్దరు క్రీడాకారులను ఎంపిక చేయటం పట్ల అసోసియేషన్ అధ్యక్షుడు పొక్కూరి చిన్న రాజయ్య, చైర్మన్ వంతకాని సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య, ఉపాధ్యక్షులు వర్ష శ్రీనివాస్, జాగరి అజయ్‌కుమార్, కార్యదర్శు లు సారంగపాణి, సాంబ మూర్తి, ప్రసాద్, బెడిక రాజయ్యలు అభినందనలు తెలిపారు.






## నామినేషన్ వేసిన ఐఎన్‌టియుసి నాయకులు

**కోల్‌బెల్ట్, అక్టోబర్06, (ప్రభాతవార్త)**



సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల కోసం శుక్రవారం ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్, కేంద్ర కమిటీ నాయకులు నర్సింహారెడ్డి, ధర్మపురి, త్యాగరాజన్, పసునూటి రాజేందర్, కే సదానందం, కోట రవీందర్‌రెడ్డి, గుండేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సకల సౌకర్యాలతో ప్రభుత్వ ఆసుపత్రి

**- జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా**

**భూపాలపల్లి రూరల్, అక్టోబరు 6, (ప్రభాతవార్త)**



జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి బ్లడ్ ప్లేట్‌లెట్స్ వేరు చేసే యంత్రం, పేషంట్ సహాయకులు వేచి ఉండే గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన అన్ని వసతులు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. పల్లెల్లో, పట్టణాల్లో కార్పోరేట్ స్థాయిలో మెరుగైన వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతీ ఆసుపత్రిలో అవసరమైన అన్ని పరికరాలను సమకూర్చడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో సర్కారు దావాఖానకు వెళ్లద్దనే భావనలో చాలా మంది ఉండేవారని, కానీ ప్రస్తుతం ఏ చిన్న రోగమైనా.. పెద్ద రోగమైనా వస్తే సర్కారు దావాఖానానే ముందుగా గుర్తుకు వస్తుందని స్పష్టం చేశారు.

## వృత్తి నైపుణ్యం మెరుగు పరచడానికి కృషి

**చిట్యాల, అక్టోబర్ 6, (ప్రభాతవార్త)**

వృత్తి నైపుణ్యం మెరుగు పరిచి ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్లు అన్నారు. మండలంలోని చల్లగరిగ, గోపాలపురం, గుంటూరుపల్లి, జూకల్ గ్రామాల డ్వాక్రా మహిళలకు రైతు వేదికలో కుట్టు మిషన్లను వారు శుక్రవారం పంపిణీ చేశారు. చల్లగరిగ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ కానుకగా ఆడపడుచులకు ఇచ్చే బతుకమ్మ చీరలను వారు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు క్రీడా నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు గ్రామీణ ప్రాంతాలలోని యువతి, యువకులకు వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరచడానికి వివిధ రకాల పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకుని జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సర్పంచ్‌లు కర్రే మంజుల-అశోక్ రెడ్డి, పుట్టపాక మహేందర్, పువ్వాటి రాణి-వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ రామయ్య, ఏపిఎం మంజుల,పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సిరికొండ నిధులతో 240వీధిలైట్ల ఏర్పాటు

**చిట్యాల, అక్టోబర్ 6, (ప్రభాతవార్త)**



మండలం లోని అందుకుతండా గ్రామంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి నిధులతో 240వీధి లైట్లను ఏర్పాటు చేశారు. సర్పంచ్ భాస్కర్ ఆధ్వర్యంలో వాడవాడలా వీధిలైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. మారుమూల గ్రామమైన అందుకుతండ గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి, వీధిలైట్లను ఏర్పాటు చేసిన సిరికొండ మధుసూదనా చారికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు క్రికెట్ కిట్ల పంపిణీ

**చిట్యాల, అక్టోబర్ 6, (ప్రభాతవార్త)**



మండలకేంద్రంలోని హైస్కూల్ విద్యార్థులకు సర్పంచ్ పూర్ణచందర్ రావు, ఎంపిటీసీ కటుకూరి పద్మ-నరేందర్‌లు క్రికెట్ కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకొని అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి కుమార్, ప్రధానోపాధ్యాయుడు రఘుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ఆశ'ల జీవితాల్లో వెలుగు బాట నింపాలి

**చిట్యాల, అక్టోబర్ 6, (ప్రభాతవార్త)**



ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, వ్యాధుల నివారణ కోసం ప్రత్యేక కృషి చేస్తున్న 'ఆశ'ల జీవితాలకు వెలుగు బాట నింపాలని ఆశల కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈమేరకు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు అంబాల రాధిక, తాటిపెల్లి సాయివేదలు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఆశ కార్యకర్తల శ్రమను గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రికెట్ కిట్‌లను పంపిణీ చేసిన మార్కెట్ చైర్మన్, సర్పంచ్

**గణపురం, అక్టోబర్ 6, (ప్రభాతవార్త)**

గణపురం మండలం మైలారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అందిస్తున్న క్రీడా, క్రికెట్ కిట్‌లను క్రీడాకారులకు భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొలుసాని లక్ష్మీనరసింహా రావు, సర్పంచ్ నల్లాని అరుణ-తిరుపతిలు శుక్రవారం పంపిణీ చేశారు. నాయకులు దౌడు రమేష్, హఫీజ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన గీత కార్మికుడికి ఆర్థిక సహాయం

**గణపురం, అక్టోబర్ 6, (ప్రభాతవార్త)**



గణపురం మండలకేంద్రానికి చెందిన గీత కార్మికుడు తాళ్లపల్లి కృష్ణ స్వామి గౌడ అనారోగ్యంతో మృతి చెందగ వారి కుటుంబ సభ్యులకు గణపురం గౌడ సంఘం అధ్యక్షుడు మార్క కొమురయ్య గౌడ్ రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపిటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బత్తిని శంకర్ గౌడ్, లాదెల్ల శంకర్ గౌడ్, మామిళ్ల వెంకన్న గౌడ్, మార్క మొగిలి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి వృధాపై కాంగ్రెస్ నాయకుల నిరసన

**గణపురం, అక్టోబర్ 6, (ప్రభాతవార్త)**



మండల కేంద్రంలోని ధర్మరావుపేట మూలమ లుపు వద్ద గత పది రోజులుగా మిషన్ భగీరథ పైపులైన్ పగిలి నీరు వృధాగా పోతుండడంతో శుక్రవారం గణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ..గత పది రోజులుగా నీరు వృధాగా పోతున్న మిషన్ భగీరథ అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజాప్రతినిధులు కూడా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారిపై భారీ వాహనాలు వెళుతుండడంతో నీరు పైకి ఉబికి వచ్చి రోడ్లన్నీ బురదమయమవుతున్నాయని వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండలకేంద్రంలో మిషన్ భగీరథ పైప్‌లైన్‌లు నాణ్యత లోపంతో వేయడం వల్లే ఈపరిస్థితి ఏర్పడుతుందని వెంటనే అధికారులు స్పందించి ప్రధాన రహదారిపై పగిలిన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఒరుగంటి కృష్ణ గౌడ్, మామిండ్ల మల్లికార్జున గౌడ్, దూడపాక దుర్గయ్య, పల్లె దామోదర్ గౌడ్, పాష తదితరులు పాల్గొన్నారు.

## నేడు కైలాపూర్ జీపి భవనం ప్రారంభం

**చిట్యాల, అక్టోబర్ 6, (ప్రభాతవార్త)**

పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో భాగంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మండలంలో పర్యటించనున్నట్లు ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్యలు తెలిపారు. మండలంలోని లక్ష్మీపురం తండా, కొత్తపేట, చల్లగరిగ, చిట్యాల, కైలాపూర్ గ్రామాలలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కైలాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారని సర్పంచ్ చింతల శ్వేత-సుమన్ తెలిపారు. మండలానికి మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంలో 12గ్రామాలకు గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు కాగా కేవలం కైలాపూర్ గ్రామ పంచాయతీ భవనం పూర్తి కావడం విశేషం.

# టికెట్ ఆశిస్తున్న భూపాల్‌నాయక్ కాంగ్రెస్‌లో ఎప్పుడు చేరారు

## రేవంత్‌రెడ్డి నియోజకవర్గమైతే సరిపోతుందా

ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్

కిసాన్ పరివార్ అనే స్వచ్ఛంత సంస్థను ఏర్పాటు చేసుకుని దానిద్వారా కొన్నికార్యక్రమాలు చేపడుతున్నాని వలసకూలీలకు కేంద్రమైన మహబూబ్‌నగర్‌ఉమ్మడి జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గంకు చెందిన భూపాల్ నాయక్ డోర్నకల్ సీటుపై ఆశపడ్డాడు. టికెట్ ఆశిస్తున్న భూపాల్‌నాయక్ ఈనియోజకవర్గంకు కొత్తగానే పరిచయం అవుతున్నాడు. కొడంగల్‌లో తమ కుటుంబీకులు ఎవ్వరైనా కాంగ్రెస్‌లో ఉండవచ్చు కాని భూపాల్ నాయక్ కాంగ్రెస్‌పార్టీలోనే ఉంటే ఇప్పటివరకు పార్టీ కోసం ఏమైనా పనిచేశాడా? లేందటే రేవంత్ రెడ్డి తెలుసుగనుక పార్టీలో చేరకపోయినా టికెట్ తెచ్చుకోవచ్చనే దీమాతో ఏమైనా ఉన్నాడా ,అయితే జిల్లాలోని నేతలు మాత్రం భూపాల్ నాయక్ కాంగ్రెస్‌లో చేరలేదనేది స్పష్టంగా చెబుతున్నారు.చేరితే కనీసం జిల్లా అధ్యక్షుడికైనా సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది కాని అలాంటి ఏమిలేదు. ఎవ్వరికి తెలియకుండా ఎలా చేరుతాడు అంటే ఇంకా కాంగ్రెస్‌తీర్థం పుచ్చుకోలేదనేది డోర్నకల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్‌శ్రేణుల మాట. ఆర్థికంగా బలవంతుడు కావచ్చుకాని టికెట్ కావాలి అంటే ముందుగా పార్టీలో అదికూడా జిల్లా నేతల సమక్షంలో జరగాలి అలా జరగలేదు. అంటే సీటుపై అనుమానాలు ఎందుకంటే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి .తుమ్మలనాగేశ్వరరావు, మైనంపల్లిహనుమంతరావు, జూపెల్లి కృష్ణారావు.నారాయణరెడ్డిలాంటి కీలకనేతలు ముందుగా కాంగ్రెస్‌లో చేరిన తర్వాతనే వారికి సీటు గ్యారంటీ లభించింది. దేనికైనా ఒక విదానం ఉంటుంది అసలు కాంగ్రెస్‌లోనే చేరకుండా తనకే టికెట్ కావాలని నేరుగా తెలంగాణ ఇన్‌చార్జీ ఠాక్రేను.పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని కలిసి కోరడం జరిగింది. దీంతో డోర్నకల్ నియోజకవర్గంలో టికెట్ ఆశిస్తున్నవారి సంఖ్య ముగ్గిరికి చేరింది.గత అనేక సంవత్సరాలుగా కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్న నెహ్రూనాయక్, రామచంద్రునాయక్‌లో ఈ సీటు కోసం తలపడుతున్నారు. అదిష్టానం అశీస్సులు ఈ ఇద్దరిలో ఎవ్వరికి ఉన్నాయో తెలియదు లేదంటే సర్వేఆదారంగా ఏమైనా టికెట్ కెటాయిస్తారోకాని నువ్వానేనా అనే రీతిలో ఈ ఇద్దరిమద్యకొనసాగుతుంది. దీనికి తోడు సురేందర్‌రెడ్డి అశీస్సులు కూడా కీలకమే కాని కొత్తగా ఈ నియోజకవర్గంలో అడుగుపెట్టిన భూపాల్‌నాయక్ ఈ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతలు కొద్దిమంది మాత్రమే ఉండగా అసలు భూపాల్ నాయక్ ఎప్పుడు కాంగ్రెస్ చేరాడు అనేది తెలియాల్సి ఉంది కాంగ్రెస్‌లో చేరిన దాఖాలాలు లేని అతనికి ఏవిదంగా డోర్నకల్ టికెట్ ఇస్తారు.అనేది స్థానికుల సందేహాం, ముందుగా స్వచ్ఛంద సంస్థద్వారా ఏపకార్యక్రమాలు ఇప్పటివరకు చేపట్టారు వలసకూలీల జిల్లానుండి వెనకబడిన జిల్లాకు వచ్చిన భూపాల్ నాయక్ ఇప్పటివరకు ఈ జిల్లాలోని గిరిజనుల అబివృద్ధికి ఏమి చేపట్టారు అనేది కూడా తెలిపితే ప్రజలకు దగ్గర కావచ్చు.కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నిస్తున్న తమరు కాంగ్రెస్‌లో ఎప్పుడు చేరారు అనేదానిపై కూడా స్పష్టత ఇవ్వాల్సి ఉంటుంది.

# అత్యాచారానికి పాల్పడిన లాయర్‌ను కఠినంగా శిక్షించాలి



గార్ల, అక్టోబర్6 ప్రభాతవార్త:

డోర్నకల్ పట్టణంలోని ఓమైనర్ దళిత బాలికపై అత్యాచారానికి పాల్పడిన లాయర్ రమేష్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఐద్వ మండల అధ్యక్షురాలు అలవాల సత్యవతి, సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దళితమైనర్ బాలికను అత్యాచారం చేసిన లాయర్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తు శుక్రవారం స్థానిక నెహ్రూసెంటర్‌లో ఐద్వ, సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు డోర్నకల్‌లోని ఎస్సి, బిసి కాలనీకి చెందిన అభంశుభం తెలియని ఓమైనర్ దళిత బాలికకు మాయమాటలు చెప్పి లొంగదీసుకొని అత్యాచారానికి పాల్పడిన రమేష్ లాయర్ వృత్తిలో ఉండి న్యాయం కాపాడే లాయర్ వృత్తిలో ఉండి ఇలాంటి దారుణానికి పాల్పడటం సిగ్గుచేటన్నారు. బాలికపై అత్యాచారానికి పాల్పడి నాలుగురోజులైనా అరెస్టేచేయకపోవడం దారుణమన్నారు. మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, నిందితుడుని వెంటనే అరెస్ట్ చేయాలని లేనియెడలా దశలవారిగా అందోళనలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ రాస్తారోకోకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, ఐద్వ నాయకులు అలవాల రామకృష్ణ, ఎస్.నాగరాజు, శ్రీను, భిక్షం, సాయి, సంపత్, నాగమణి, సుజాత, పద్మ, తదితరులున్నారు.

# చెవిలో పువ్వులు.. చేతిలో చిప్పలతో నిరసన



కురవి, అక్టోబర్06, ప్రభాతవార్త

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్నా భోజన కార్మికులు శుక్రవారం చెవిలో పువ్వులు.. చేతిలో చిప్పలు పట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పాతిగంటి మల్లయ్య మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ గతంలో అసెంబ్లీసాక్షిగా పెంచిన విధంగా వేతనాన్ని చెల్లించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. కనీస వేతనంగా రూ.26వేలు చెల్లించి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ప్రమాదభీమా సౌకర్యం కల్పించి షరతులేకుండా రుణ సదుపాయం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పగిడి లక్ష్మి, రాధిక, సువర్ణ, గోపమ్మ, జయమ్మ, మెరుసు జయమ్మ, వనజ, తార, రమణ, కోల రమణ, కౌసల్య, మూతి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలోనే తండాలకు బిటిరోడ్లు



కురవి, అక్టోబర్06, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే తండాలకు మహర్దశ పట్టిందని మండల జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బోడతండా నుండి చింతపల్లి కుంట వరకు రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్ సహకారంతో రూ.2కోట్లతో మంజూరైన బిటిరోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పాలకులు తండాలను, గ్రామాలను పూర్తిగా విస్మరించారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిదేండ్లలోనే గ్రామాలకు, తండాలకు సకల సదుపాయాలు కల్పించి రూపురేకలే మార్చాడన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బోడ శ్రీను, నాయకులు బండి లక్ష్మారెడ్డి, ఐలి నరహరిగౌడ్, నెహ్రూనాయక్, ఎస్.కె జానిమియా, బుజ్జిరవినాయక్, వెంకటేశ్వర్లు, పార్వతిపాండునాయక్, బావ్‌సింగ్, వీరన్న, పుల్‌సింగ్, పకిరా, రవీందర్, మంగిలాల్, రాందాస్, నాగార్జున, వీరన్న, హన్మంతు, రాజు, వీరన్న, రాజేందర్, సైదులు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరెల పంపిణీ



కురవి, అక్టోబర్06, ప్రభాతవార్త

మండలంలోని బిబినాయక్‌తండాలో సర్పంచ్ బోడశ్రీను ఆధ్వర్యంలో జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి మహిళలకు చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అతిపెద్దపండుగ అయిన బతుకమ్మ పండుగను వైభవంగా జరుపుకునేందుకు రాష్ట్రప్రభుత్వం మహిళలకు చీరెలను పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బండి లక్ష్మారెడ్డి, నరహరి, నెహ్రూనాయక్, బుజ్జిరవి, వెంకటేశ్వర్లు, వీరన్న, పార్వతిపాండు, బోడ పద్మ, సాలి, బుజ్జి, విజయ, కమలమ్మ, విజయ, కమలి, దేవి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట తహశీల్దారుగా భగవాన్‌రెడ్డి

మహబూబాబాద్, అక్టోబర్06, ప్రభాతవార్త

మహబూబాబాద్ తహశీల్దారుగా నూతనంగా భగవాన్‌రెడ్డి నేడు బాధ్యతలు స్వీకరించనున్నారు. బయ్యారం తహశీల్దారుగా విదులు నిర్వహిస్తున్న భగవాన్‌రెడ్డి బదిలీపై మహబూబాబాద్‌కు వచ్చారు. ఈ మేరకు మహబూబాబాద్ తహశీల్దారు ఇమ్మానియేల్ బయ్యారంకు బదిలీపై వెళ్లారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# ఓటుహక్కు శాతం పెరిగేందుకు దోహదపడిన స్వీప్ కార్యక్రమాలు

మహబూబాబాద్, అక్టోబర్06,ప్రభాతవార్త

యువ ఓటర్ల నమోదుకు చేపట్టిన స్వీప్ కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయని, యువతలో చైతన్యం పెరిగి అత్యధికంగా ఓటునమోదు చేయించుకున్నారని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి.లో కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 18సంవత్సరాలు నిండిన యువతను లక్ష్యంగా చేసుకొని కళాశాలలు, కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయాలు, వసతి గృహాలలో సమావేశాలు ఏర్పాటు చేయడమే కాక సమావేశాలు నిర్వహించి ఓటుహక్కు విశిష్ఠత తెలియజేయడంతో యువతియువకులు ఓటు నమోదుకు ఆసక్తి చూపడంతో 4889గా నమోదైన ఓటరుజాబితా 15,803కు పెరిగిందన్నారు. అదేవిధంగా జెండర్ రేషియో కూడా 1000పురుషులకు 500మహిళలు ఉండగా 600లకు పెరిగిందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, స్వీప్ నోడల్ అధికారి, డిఆర్‌డిఏ సన్యాసయ్య, ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, తహశీల్దార్లు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విఓఏలకు సమ్మెకాలంతో కూడిన వేతనాన్ని విడుదల చేయాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్06, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా గత ఏప్రిల్ 17నుండి మే 30వరకు నిరవధిక సమ్మె నిర్వహించిన ఐకెపి వివోఏలకు సమ్మెకాలంతో కూడిన వేతనాన్ని విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం వెలిశాల సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సిఐటియు ఆధ్వర్యంలో 44రోజులుగా సమ్మె నిర్వహించినందున ఫలితంగా సెర్ప్ నుండి 1100, విఓ నుండి రూ.1000 అదనపు వేతనాలు ప్రకటించిందని వివరించారు. సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని, రూ.10లక్షల ప్రమాదభీమా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు చింతా మౌనిక, కందుల శోభారాణి, నీలం కృష్ణవేణి, దార శ్రీలత, ఆకుల వసంత, వినోద, అనిత, శ్రీలత, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న బిజెపిని తరిమికొట్టాలి



మహబూబాబాద్ రూరల్, అక్టోబర్06, ప్రభాతవార్త

దేశంలో ప్రజావ్యతిరేక పాలన సాగిస్తూ రైతువ్యతిరేక చట్టాలను తీసుకొస్తున్న బిజెపి పార్టీని దేశం నుండి తరిమికొట్టాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని బేతోల్ గ్రామంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జెండాను పాల్వాయి యాదగిరి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాంమ్మూర్తి మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దళితులను వివక్షకు గురిచేసిందన్నారు. రిజర్వేషన్‌లను తొలగించడానికి కుట్రలు చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా పేదదళితులపై సాగిస్తున్న హింసాకాండకు వ్యతిరేకంగా భావసారుప్య సంఘాలతో కలసి పోరాటాలు కెవిపిఎస్ నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శేషం కిరణ్, మాజీ సర్పంచ్ గద్దపాటి మందుల మహేందర్, సంతోష్, ఎల్లయ్య, వెంకన్న, ప్రశాంత్, రాములు, ఖాదర్‌బాబా, ఉదయ్‌ప్రతాప్, వెంకన్న, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరెల పంపిణీ ప్రారంభం : డాక్టర్ సీతామహాలక్ష్మి

## గృహలక్ష్మి మంజూరి పత్రాలు, క్రీడా సామాగ్రీ పంపిణీ

*నెల్లికుదురు, అక్టోబర్ 6, ప్రభాతవార్త*

ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగకు పండుగ కానుకగా అందచేస్తున్న బతుకమ్మ చీరెలను మండలంలోని వివిద గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి చేతుల మీదుగా స్థానిక జడ్పిటీసి మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు తోపాటు అయా గ్రామాల సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించిన అనంతరం గృహలక్ష్మిలో ఎంపికైన లబ్దిదారులకు మంజూరి పత్రాలు, అయా గ్రామాల్లోని క్రీడాకారులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ.... తెలంగాణ



ప్రభుత్వం ప్రవేశపెడ్తున్న సంక్షేమపథకాలు ఏదో విదంగా ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. కసిఅర్ తెలంగాణలో ప్రవేశపెడ్తున్న సంక్షేమపథకాలు ఇతర రాష్ట్రాలకు అదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు బిఅర్ఎస్ పార్టీకి అండగా నిలిచి, మూడోసారి ఎమ్మెల్యేగా శంకర్‌నాయక్‌కు ఓటు వేసి గెలిపించుకోవాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కాగ మండలంలోని హేమ్లా తండ, శ్రీరామగిరి, మునిగలవీడు, నెల్లికుదురు, బ్రాహ్మణకొత్తపెల్లి, రామన్నగూడెం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో డాక్టర్ సీతామహాలక్ష్మి ముఖ్య అతిధిగా పాల్గొని ఆమే చేతుల మీదుగా చీరెల పంపిణీ ప్రారంభించగా, మండలంలోని రావిరాల గ్రామంలో డాక్టర్ సీతామహాలక్ష్మి ఆకస్మికంగా మహాబాద్‌లో ఓ కార్యక్రమానికి పాల్గొనడానికి వెళ్ళిన క్రమంలో స్థానిక జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు చేతుల మీదుగా బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడంతోపాటు గృహలక్ష్మి మంజూరి పత్రాలు ,క్రీడా సామాగ్రీ పంపిణీ క్రీడాకారులకు అందచేశారు. అయా గ్రామాల సర్పంచ్‌లు వీరన్ననాయక్, నల్లాని నవీన్‌రావు, డొనికెన జ్యోతి, అనీల్, యాదగిరిరెడ్డి, యాకన్న, పద్మసాయిలు, ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, శ్రీరామగిరి ఎంపిటీసి సుభాషిణి, అర్ఎస్ఎస్ మండల కోఆర్డీనేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్‌యాదవ్, సర్పంచ్, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బీముడు, బత్తిని అనీల్‌గౌడ్, నెల్లికుదురు ఉప సర్పంచ్ గుండ్లపెల్లి యాకన్న, యూత్ మండల అధ్యక్షులు జంగ వంశీ, డొనికెన శ్రీను, పొరెండ్ల గణేష్, మాదిరి ప్రశాంత్, ఎచ్ అశ్విన్, ఎడ్ల మహేష్‌లతోపాటు అయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కాంగ్రెస్ టికెట్ మాదే,గెలుపు మాదే

### మానుకోట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

### ఏఐసిసి సభ్యురాలు ఉమమురళినాయక్

*నెల్లికుదురు,అక్టోబర్ 6,ప్రభాతవార్త*



మహాబాద్ నియోజక వర్గం నుండి కాంగ్రేస్ అభ్యర్దిగా పోటీ చేయడానికి అధిష్టానం ఇచ్చే టికెట్ మాదేనని, రాబోవు ఎన్నికల్లో మహాబాద్ నియోజక వర్గంలో కాంగ్రేస్ జెండా ఎగురవేస్తు గెలుపొందేది మేమేనని ఏఐసిసి సభ్యురాలు, మాజీ మానుకోట మున్సిపాలిటీ మాజీ చైర్‌సర్పన్ ఉమమురళినాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళినాయక్ జన్మధిన వేడుకలను కాంగ్రేస్ పార్టీ జిల్లా ఉపాద్యక్షులు బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు సత్యపాల్‌రెడ్డిల నేతృత్వంలో బారి సంఖ్యలో తరలివచ్చిన కాంగ్రేస్ పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి జన్మధిన కేక్‌ను కట్‌చేసి జన్మధిన వేడుకలో పాల్గొనగా, కార్యకర్తలు బాణాసంచ కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ...కాంగ్రేస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పాడుపడ్తుందన్నారు. డాక్టర్ మురళినాయక్ వైద్యవృత్తిలో ఎందరికో ఆర్థిక స్థోమతలేని వారికి సైతం తాను సహాయం చేస్తు, వైద్యం అందిస్తు వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ చేతిగుర్తుపై త్వరలో అదిష్టానం అశీస్సులతో ఎమ్మెల్యే అభ్యర్దిగా బరిలో నిలువబోతున్న డాక్టర్ మురళినాయక్ ప్రజల అశీర్వాదంతో అఖంధ మేజారితో గెలిపించుకోవాల్సిన బాద్యత ప్రతి కాంగ్రేస్ కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ యూత్ అధ్యక్షులు గోగుల అశోక్, యూత్ జిల్లా కార్యదర్శి మద్ది రాజేష్, ఇట్టి దేవేందర్‌రెడ్డి, పెరుమాండ్ల మల్లేషం గౌడ్, ఎండి గౌస్ పాష, గొట్టిముక్కుల నరేందర్, పులి వెంకన్న, గంగిడి ఎల్లారెడ్డి, పులి నర్సయ్య, శ్రీనివాస్, బత్తిని మల్లయ్యలతోపాటు వివిద గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫాంపై రైతులకు అవగాహాణ

*నర్సింహులపేట,అక్టోబర్ 6, ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం అయిల్‌ఫాం సాగకు వివిద సబ్సిడిలతో రైతులను ప్రోత్సహిస్తుందని రైతులకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డివిజినల్ ఉద్యాయనవన అధికారి రాకేష్ అన్నారు. శుక్రవారం ఈ మేరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో అయిల్‌ఫాం సాగుపై రైతులకు అవగాహాణ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అయిల్‌ఫాం సాగుతో రైతుల అధిక లాబాలు పొందవచ్చునన్నారు. ఒక్కసారి నాటితే 25సంవత్సరాల వరకు పంట దిగుబడి వస్తుందని, పంటను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, అయిల్‌ఫాం సాగు అధికారి రాములు, ఏఈఓలు మౌనిక, కరిష్మా తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో దళిత బంధు చిచ్చు

### కమీషన్లు ఇస్తు,చెప్పుచేతల్లోని వారికే దళితబంధా

*ఇనుగుర్తి, అక్టోబర్ 6, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని జిపి కార్యాలయం నుండి పెద్దబస్టాండ్ వరకు దళితుల ఆద్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించి, అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా దళితులు పలువురు మాట్లాడుతూ...దళిత బందు అర్హులకు కాకుండా అనర్హులు, బిఅర్ఎస్ పార్టీ నాయకులకే వర్తించే విదంగా గ్రామ ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారని, కమీషన్లకు కక్కుర్తి పడి తమతమ బందువులనే ఎంపిక చేస్తు నిజమైన పేద దళితుల నోట్లో మట్టికొడ్తున్నారని మండిపడ్తు రోడ్డుపై దర్నా నిర్వహించారు. కేసిఅర్ పేదవారి కోసం గృహలక్ష్మి, దళితబందు తీసుకొస్తే పార్టీ నాయకులు మాత్రం పథకాలకు తూట్లు పొడుస్తున్నారన్నారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చొరువతీసుకుని అసలైన లబ్దిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై సర్పంచ్ దార్ల రాంమూర్తిని వివరణ కోరగా ఇనుగుర్తి గ్రామంలో 50 యూనిట్లు మంజూరి చేశారని, మిగితా వారికి కూడ విడుతవారిగా దళితబందు వస్తుందని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తెలిపారని, దళితులు తొందరపడోద్దని తెలిపారు. ఈకార్యక్రమంలో సిందూరు అనీల్, పప్పుల అంజి, ఎర్రం శ్రీను, సుభద్ర, స్వరూప, వెంకన్న, సులోచన, సువర్ణ, సాగర్, సుదీర్, యాకన్న, బిక్షం, రామచంద్రు, నిర్మల, మరియా, యశోద, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఓకేసారి రూ.1లక్ష రుణమాఫీ చేయాలి

*ఇనుగుర్తి, అక్టోబర్ 6, ప్రభాతవార్త*



రైతులకు ఓకేసారి రూ.1లక్ష రుణమాఫీ చేయాలని, మండల కేంద్రంలోని ఐఓబి బ్యాంక్‌లో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పిఏసిఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ప్రభుత్వం రూ.1లక్ష వరకు రుణమాఫీ చేస్తుందని గొప్పలు చెప్పుకోవడం తప్ప రూ.1లక్ష రుణమాఫీ ఏదని ప్రశ్నించారు. బ్యాంక్ ఖాతాదారుల్లో 23వందల మందికి రుణమాఫి వచ్చిందని నోటీసు బోర్డుపై పెట్టారని, కానీ అందులో 13వందల మందికి నేటికి రుణమాఫీ కాలేనది ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతులతో ఆడుకుంటుందని, రాబోవు ఎన్నికల్లో రైతులే గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో గంజి రాజేందర్‌రెడ్డి, అల్లపు రాములు, కొంతం రాములు, భూక్య బిక్షం, ఇస్లావత్ రాజు, గంజి వెంకట్‌రెడ్డి, మాదవి, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వరం సీఎం అల్పహారం

*తొర్రూరు రూరల్, అక్టోబర్06, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సిఎం కేసీఆర్ అల్పహార పథకానికి శ్రీకారం చుట్టారని ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని మాటేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పహార పథకాన్ని వారు ప్రారంభించారు. అనంతరం పాఠశాల హెచ్.ఎం కొండేటి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో విద్యార్థుల ఆకలి తీరుస్తుండగా ఇక నుండి ఉదయం వేళల్లో కూడా అల్పహారం అందించి వారు ఆకలికి ఎదురుచూడకుండా సిఎం కేసీఆర్ గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. వారం రోజుల పాటు రోజుకు ఒక అల్పహారం విద్యార్థులకు అందుతుందన్నారు. తద్వారా నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతోపాటుగా వారికి చదువుపట్ల ఏకాగ్రతను పెంచడంలో ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఇట్టే శ్యామ్ సుందర్‌రెడ్డి, సర్పంచ్ వల్లపు శోభయాకయ్య, సిడిపివో హైమావతి, సూపర్‌వైజర్ సునిత, పినాకపాణి, జనార్ధన్‌రాజు వెంకట్‌రెడ్డి, నాగేష్, మహంకాళి అశోక్, ఉప్పలయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కేసిఆర్ సంక్షేమాలు దేశానికే ఆదర్శం

*నర్సింహులపేట,అక్టోబర్ 6, ప్రభాతవార్త*



తెలంగాణలో ముఖ్యమంత్రి ప్రవేశపెడ్తున్న సంక్షేమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు మేర్గు శంకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముంగిమడుగు గ్రామంలో బతుకమ్మ చీరెలు, గృహలక్ష్మి లబ్దిదారులకు పట్టాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని పెంపోందించే విదంగా ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగకు 18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు ప్రభుత్వం చీరెలను పంపిణీచేస్తుందన్నారు. కేసిఅర్ ప్రవేశపెడ్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటిని చేరుతున్నాయని కొనియాడారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాగర్, వార్డు సభ్యులు రాంమూర్తి, వీరమల్లు, వీరయ్య, డీలర్ శామానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 6గ్యారెంటి పథకాల ప్రచారం

*పెద్దవంగర, అక్టోబర్06, ప్రభాతవార్త*

మండలంలోని రామచంద్రుతండా గ్రామపంచాయతీలో పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్‌పార్టీ యూత్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణగౌడ్, ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6గ్యారెంటి పథకాలను అమలు చేస్తుందని ఇంటింటికి, గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డికుంటతండ సర్పంచ్ జగ్గునాయక్, మండల నాయకులు అనపురం వినోద్, జాటోతు వెంకన్న, యువజన నాయకులు దంతాలపల్లి ప్రశాంత్, ఆవుల సతీష్, రామ్‌చరణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల మూలమలుపులపై హెచ్చరికల బోర్డుల ఏర్పాటు

## స్వచ్ఛంద సంస్థ సహకారంతో

## గంగారం పోలీసుల చర్యలు

గంగారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

రోడ్ల మూలమలుపుల వద్ద ప్రమాదాల నివారణ చర్యలపై గంగారం పోలీసులు దృష్టి సారించారు. ఈమేరకు ఆ మండలంలోని కోమట్లగూడెం గ్రామానికి చెందిన కోదండరామ సేవాసమితి సహకారంతో రోడ్లపై ప్రమాద నివారణ హెచ్చరికల బోర్డులు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా గంగారం మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటు కొత్తగూడ మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిపై కూడా తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలు, ప్రమాద కరంగా ఉన్న మూల మలుపులను గుర్తించారు. ఈ క్రమంలో శుక్రవారం గూడూరు సిఐ ఫణిధర్ నేతృత్వంలో గంగారం, కొత్తగూడ



ఎస్ఐలు దిలీప్, నగేష్‌లు కోదండరామ సేవా సమితి ప్రతినిధులతో కలిసి ప్రమాద సూచికల బోర్డులను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా గూడూరు సిఐ ఫణిధర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ చంద్రమోహన్, డిఎస్పీ సత్యనారాయణల ఆదేశాల మేరకు గంగారం ఎస్ఐ దిలీప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపటి ్టనట్లు తెలిపారు. కోమట్లగూడెం గ్రామంలోని కోదండరామ సేవాసమితి సహకారంతో రూ.75వేలు వెచ్చించి రేడియం స్టిక్కరింగ్‌తో కూడిన 32 ప్రమాద సూచికల బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోడ్డు భద్రత గురించి ఏజెన్సీలోని గంగారం, కొత్తగూడ మండలాల ప్రజలు కనీస అవగాహన కలిగి ఉండాలని, విధిగా రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్రవాహనం నడిపే ప్రతి ఒక్కరు తలకు హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రమాద సూచిక బోర్డుల ఏర్పాటుకు సహకరించిన కోదండరామసేవా సమితి సభ్యులను సిఐ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిఐ బృందంతో పాటు కోదండరామ సేవా సమితి చైర్మన్ సైప సురేష్, శ్రీకాంత్, రాంచందర్, రవి, నవీన్, రామారావు పాల్గొన్నారు.




## కేసముద్రంలో మురళీనాయక్ జన్మదినవేడుక

కేసముద్రం, అక్టోబర్ 6,ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకుడు మురళీనాయక్ జన్మదిన వేడుకను కేసుమద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమమురళీనాయక్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డిలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మిట్టకంటి రాంరెడ్డి, బాలునాయక్, లక్ష్మి, అయూబ్‌ఖాన్, సారయ్య, శ్రీహరి, శ్రావణ్, యాకుబ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## డీటీఎఫ్ రాష్ట్ర వైజ్ఞానిక రజతోత్సవ మహాసభలు విజయవంతం చేయాలి

కొత్తగూడ అక్టోబర్ 6 ప్రభాతవార్త



డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ తెలంగాణ 5వ రాష్ట్ర వైజ్ఞానిక రజతోత్సవ మహాసభలు ఈనెల 15,16,17 తేదీలలో మహబూబాబాద్ జిల్లాలో అన్నపూర్ణ గార్డెన్ భగీరథ కాలనీలో మహాసభలు జరుగుతాయని జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్,జిల్లా ఉపాధ్యక్షులు ఈసల లక్ష్మయ్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయం వద్ద డీటీఎఫ్ గోడ పత్రికలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సిహెచ్ పొట్టయ్య,ప్రధానకార్యదర్శి వాసం ప్రభాకర్, సుధాకర్, జుముకిలాల్, రమేష్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం రిజర్వేషన్‌తో ఆదివాసీలకు ఉద్యోగాలు కల్పించాలి

కొత్తగూడ అక్టోబర్ 6 ప్రభాతవార్త



జీవో నెం 3 ని చట్టం చేసి ఏజెన్సీ ప్రాంతంలో వందశాతం రిజర్వేషన్‌తో ఆదివాసీలకు ఉద్యోగాలు కల్పించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి బైక్ ర్యాలీగా బయ్యారం మండలానికి తరలి వెళ్తున్నట్లు ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు దనసరి రాజేష్ తెలిపారు.

## గూడూరులో మురళీనాయక్ జన్మదినవేడుక

గూడూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ మానుకోట నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ జన్మదిన వేడుకను యూత్‌కాం గ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మురళీనాయక్ సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపారు. అనంతరం నాయకులు పరస్పరం కేక్ తినిపించుకొని సంబురాలు జరుపుకున్నారు. అనంతరం గూడూరు సిహెచ్‌సిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. కాంగ్రెస్ నాయకులు మాధవపెద్ది రమేష్‌చందర్‌రెడ్డి, చిట్టె వెంకటేశ్వర్లు, బొల్లికొండ మధు, అర్రెం వీరస్వామి, ఎడ్ల నరేష్‌రెడ్డి, హెచ్చు శివకృష్ణ, పూజారి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## జిపి భవన నిర్మాణాలకు భూమిపూజ

గూడూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని ఊట్ల, హనుమాన్‌తండా గ్రామపంచాయతీలకు మంజూరైన భవన నిర్మాణాలకు శుక్రవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.. గ్రామపంచాయతి భవన నిర్మాణాలను ఉపాధిహామీ నిధులు రూ.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు రాజు, జ్యోతి, పిఆర్ డిఇఇ రాజలింగం, ఎఇ యశ్వంత్, ఉపసర్పంచ్‌లు శ్రీరాములు, రమేష్, చంద్రయ్య, ఈర్య, హచ్య, లింగ్య, లాల్య, హుమ్లా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి పెరుగుతున్న ఆదరణ

కొత్తగూడ అక్టోబర్ 6 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు పెట్టి ప్రజలను అభివృద్ధి పథంలో దూసుకువెళుతుంటే అదిచూసి వివిధ పార్టీల ప్రజలు బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని ఓడిసిఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్దకు వచ్చిన వివిధ పార్టీ కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుతూ పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం దేశిడి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బడే నాగజ్యోతి ని భారిమెజార్టీతో గెంచి కొత్తగూడ మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు,అధికార పార్టీ ప్రతినిధి సెప్రూరా నాయక్, ఎంపీటీసీలు మోకాళ్ళ సంతోషరాణివెంకటేష్, స్వప్నలింగన్న,గుంజేడు సర్పంచ్ అజ్మీరా రజితరమేష్,రమణరెడ్డి, దనసరి శ్రీరాములు, సిరిగిరి సురేష్,ఆవుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ముత్తారంలో బతుకమ్మ చీరల పంపిణీ

మహాముత్తారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని కొత్త ముత్తారంలో శుక్రవారం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జడ్పీ ఫ్లోర్ లీడర్, జడ్పీటీసీ లింగమల్ల శారధ హజరై మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ వేముల మధుకర్ గౌడ్, రేషన్ డీలర్‌లు మాడెం లక్ష్మణ్, గావిడి పద్మ, 10వ వార్డు సభ్యురాలు రానేని సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ యువత క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలి

### -జడ్పీటీసీ లింగమల్ల శారధ, ఎంపిపి రత్నం సుబద్ర

### -క్రీడా ప్రాంగణాలకు క్రీడా సామాగ్రి పంపిణీ

మహాముత్తారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని 24గ్రామ పంచాయతీలలో పూర్తి చేయబడిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు ఎంపిపి రత్నం సుబద్ర, జడ్పీటీసీ లింగమల్ల శారధ చేతుల మీదుగా క్రీడా సామాగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామీణ యువత క్రీడలలో రాణించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతి హబీటేషన్‌కు ఒక క్రీడా ప్రాంగణం మంజూరు చేసి క్రీడా సామాగ్రిని సరఫరా చేసిందని, గ్రామీణ యువత సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు, తహశీల్దార్ ఎన్.శ్రీనివాస్, ఎంపిఓ ఎం.శ్రీనివాస్, ఏపిఓ మోరె కుమార స్వామి, సర్పంచ్‌లు బూసి దేవేందర్ రెడ్డి, నవీన్ కుమార్, రత్నం బక్కయ్య, విమల, కుదుముల లక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉచిత గర్భకోశ వ్యాదుల చికిత్స శిబిరం

కేసముద్రం రూరల్, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని దనసరి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచితంగా గర్భకోశ వ్యాదుల చికిత్స శిబిరాన్ని శుక్రవారం సర్పంచ్ కొండేటి శ్రీవాణిరవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో స్థానిక పశువైద్యాధికారి విజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ పాడిరైతులకు పశుగ్రాసాల పెంపకం, దూడల పెంపకం, లింగ నిర్ధారణ, వీర్యం, ఎద లక్షణాల గురించి రైతులకు వివరించారు. అనంతరం 67పాడి పశువులకు గర్భకోశ వ్యాదులకు ఉచితంగా శికిత్స చేసి మందులను పంపిణీ చేశారు. పశువులకు నట్టల నివారణ మాత్రలను కూడా వేసినట్లు తెలిపారు. గోపాలమిత్ర సూపర్‌వైజర్ కె.రఘువీర్, గోపాలమిత్రలు ఎస్.కె సుభాని, సుధాకర్, పశువైద్య సిబ్బంది, పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఖిలా వరంగల్ మంత్రి కేటిఆర్ సభ సక్సెస్

## ..కేటిర్ చేతుల మీదుగా సంక్షేమ పథకాల చెక్కుల పంపిణి ..నన్నపునేనిని అభినందించిన కేటిఆర్

*ఖిలా వరంగల్ అక్టోబర్ 06 ప్రభాతవార్త:*

వరంగల్ తూర్పులో పలు సంక్షేమ పథకాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగ హాజరైన మంత్రి కేటీఆర్ వరంగల్ లో సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన అనంతరం ఖిలా వరంగల్ మండలం వాకింగ్ స్టేడియంలో ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ ఈ ఒక్కరోజు 15072 మందికి సంక్షేమ పథకాలు అందించడం గొప్పవిషయం అన్నారు. దేశంల 4016 పెన్షన్ ను 4078 మంది వికలాంగులకు అందించడం జరుగుతుందని అన్నారు. ఇదే కాదు కేసీఆర్ నాయకత్వంలో గొప్ప పథకాలు అమల అవుతున్నాయని దళిత బంధు, రైతు బంధు,



2200 వందల డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వడం కేవలం తెలంగాణ ప్రభుత్వానికి సాధ్యం అన్నారు. మైనారిటీ బంధు, బిసి బంధు, పంట నష్టం, పేదింటి అడబిడ్డలకు షాదీముబారక్ కళ్యాణాలక్ష్మి అందిస్తుందని అన్నారు. డబ్బులు లేక ఇల్లు కట్టుకోలేని 3000వేల మంది పేదలకు నేడు నియోజకవర్గంలో గృహలక్ష్మీ అందించడం జరుగుతుందని అలాగే 3వేల మందికి జీవో 58,59 ద్వారా పట్టాలు కేసీఆర్ కే సాధ్యం అన్నారు. కేసీఆర్ అంటేనే సంక్షేమమని పులిసి చూసి నక్క వాత పెట్టుకున్నట్టు కేసీఆర్ ని చూసి కొందరు భయపడుతున్నారు ప్రభుత్వ సహకారంతో 18 సంఘాలకు నేడు స్థలం అంది స్తున్న నరేందర్ ను అశిర్వదించి మళ్లి గెలిపించి తీరాలని కోరారు. అనంతరం మామునూర్ ఎయిర్ పోర్ట్ నుండి హెలికాప్టర్ క తిరిగి వెళ్లారు. ఈ కార్యక్ర మంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు,



అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నర్సంపేట ప్రాంతానికి విద్యార్థి ఉద్యమాల ఫలితంగానే మెడికల్ కాలేజ్ ఏర్పాటు

## -ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు

*నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త*

నర్సంపేట ప్రాంతానికి విద్యార్థి ఉద్యమాల ఫలితంగానే మెడికల్ కాలేజ్ ఏర్పాటు,ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఐక్య విద్యా సంఘాలు ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం నర్సంపేటలోని గెస్ట్హౌస్ ప్రాంగణం నుండి తెలంగాణ పోరాట మహిళ చాకలి ఐలమ్మ స్మారక విగ్రహం వరకు ఈ విజయోత్సవ ర్యాలీని జరిపారు.ఈ విజయోత్సవ ర్యాలీలో బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, బాలాజీ డిగ్రీ కళాశాల,సిద్దార్థ డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ ఒకేషనల్ కళాశాల, జయముఖి ఇంజనీరింగ్ కళాశాల, భద్రకాళి ఒకేషనల్ కళాశాలకు కృషి చేసిన శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వరంగల్ జిల్లాలోని నర్సంపేట డివిజన్లో ఎక్కడ లేని విధంగా అన్ని వర్గాల విద్యార్థులకు మెరుగైన విద్య అవకాశాలు కల్పించడంతో పాటు ఇటీవల కాలంలో నర్సంపేట ప్రాంతానికి మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి హెల్త్ హబ్గా నర్సంపేటలో జెట్ స్పీడ్లో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి



చేసినందుకు ఐక్య విద్య సంఘాల తరపున భారీ విజయోత్సవ ర్యాలీని జరపడం జరిగింది.ఈ ర్యాలీకి సహకరించిన విద్యాసంస్థలకు విద్యార్థి సంఘాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా

## -ఎమ్మెల్యే రెడ్యానాయక్

*మరిపెడ, అక్టోబర్06, ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు విద్యాతో పాటు నాణ్యమైన భోజనాన్ని, అప్పహారాన్ని అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నామని డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ శశాంకతో కలసి ముఖ్యమంత్రి బ్రేక్ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేద, మద్యతరగతికి చెందిన విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్న సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత ఆంగ్లమాద్యమంలో విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, వర్క్ బుక్స్, నోట్బుక్స్, నాణ్యమైన అల్పహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. పిల్లలు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు మంచిపేరు తేవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ముఖ్యమంత్రి అల్పాహారం అందించాలన్నారు. లేనియెడల సంబందిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్రావు, మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు సింధూర కుమారి, ఎంపిపి అరుణరాంబాబు, జెడ్పీటిసి తేజావత్ శారధరవీందర్, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, ఆర్డీవో నర్సింహ రావు, తహశీల్దారు సైదులు, మున్సిపల్ కమీషనర్ రాజు, సిడిపిఓ శిరీష, పాఠశాల ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటకు షాపింగ్మాల్స్ రావాలి

*మహబూబాబాద్టౌన్, అక్టోబర్06, ప్రభాతవార్త*



మున్ముందు మానుకోటలో అనేక పెద్దపెద్ద షాపింగ్మాల్స్ రావాలని మహబూ బాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్నాయక్ ఆకాంక్షించారు. శుక్రవారం పట్టణంలో ప్రారంభమైన కాసం ఫ్యాషన్ షాపింగ్మాల్ ప్రారం భోత్సవానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. మహబూబాబాద్లో షాపింగ్మాల్స్ లేకపోవడం వలన పెళ్లిళ్లు, శుభకార్యాలకు దుస్తుల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఇప్పుడు అలాంటి ఇబ్బంది లేకుండా ఎటువంటి దుస్తువులైనా కాసం షాపింగ్మాల్స్లో అందుబాటులో ఉంటాయన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్రెడ్డి, వైస్చైర్మన్ ఎం.డి ఫరీద్, ఫ్లోర్లీడర్ చిట్యాల జనార్ధన్, కౌన్సిలర్ బాలు, బారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆకలి తెలిసిన గొప్ప సిఎం కేసిఆర్

*కేసముద్రం రూరల్, అక్టోబర్ 6, ప్రభాతవార్త*



పేద ప్రజల ఆకలి తెలిసిన గొప్ప నాయకుడు సిఎం కేసీఆర్ అని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్నాయక్ అన్నారు. శుక్రవారం ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్రావులతో కలసి మండలంలోని తాళ్లపూసపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పహార పథకాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు కడుపునిండా తిండి ఉన్నప్పుడే వారు నాణ్యమైన విద్యను అభ్యసించడానికి అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో సిఎం కేసీఆర్ విద్యావిధానంలో సమూల మార్పులు తెచ్చారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రతి పని అందరికి ఉపయోగపడేలా ఉంటుందని ప్రతి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి గొప్ప స్థానానికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగం సాధించిన గిరిజన విద్యార్థిని

*నెక్కొండ, అక్టోబర్ 6, ప్రభాతవార్త*

శ్రీ వికాస డిగ్రీ కళాశాల విద్యార్థిని మాలోతు కళ్యాణి తండ్రి భద్ర తెలంగాణ టీఎస్పీఎస్సీ విడుదల చేసిన కానిస్టేబుల్ ఎగ్జామ్లో ఓపెన్ క్యాటగిరిలో ఉద్యోగం పొందడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ ఆనందరావు, ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ తాటిపర్తి అంజన్ రెడ్డి,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొత్త ముధుకర్ రెడ్డి,చైర్మన్ తిప్పని వెంకన్న, కరస్పాడెంట్ చల్ల కృష్ణ రెడ్డి, డైరెక్టర్లు ,యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు సన్మానించి అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం పథకం

*నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త*



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం పథకం ప్రారంభ మైన సంద ర్భంగా శుక్రవారం నర్సంపేట పట్టణంలో ఉన్నటు వంటి మోడల్ స్కూల్ (బొంద బడి)కి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై కేసీఆర్ బ్రేక్ ఫాస్ట్ను ప్రారంభించారు.దీని ద్వారా మొత్తం 23 లక్షలకు పైగా విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది.సీఎం బ్రేక్ ఫాస్ట్ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పౌష్టికాహారం అందించి,చదువుపై దృష్టి సారించే దిశగా మరో ప్రతిష్టాత్మక పథకానికి శుక్రవారం శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 28 వేలకు పైగా బడుల్లో ఈ పథకాన్ని ప్రారంభించారు.ప్రతిరోజు ఉదయం 9:30 గంటలకు అల్పాహారం అందించనున్నారు.బ్రేక్ ఫాస్ట్ మెనూ సోమవారం-ఇడ్లీ సాంబార్ లేదా గోధుమ రవ్వ ఉప్మా,చట్నీ,మంగళవారం-పూరి,ఆలు కుర్మ లేదా టమాట బాత్ విత్ రవ్వ,చట్నీ, బుధవారం-ఉప్మా,సాంబార్ లేదా కిచిడి,చట్నీ, గురువారం-మిల్లెట్ ఇడ్లీ,సాంబార్ లేదా పొంగల్, సాంబార్, శుక్రవారం-ఉగ్గాని,పోహా,మిల్లెట్ ఇడ్లీ,చట్నీ లేదా గోధుమ రవ్వ కిచిడి,చట్నీ, శనివారం-పొంగల్,సాంబార్ లేదా వెజిటేబుల్ పొలావ్,లేదా ఆలు కుర్మ.నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారికి చదువు పట్ల ఏకాగ్రతను పెంచే దిశగా తెలంగాణ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.ఉదయాన్నే వ్యవసాయం పనులు కూలీపనులు చేసుకోవడానికి వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులు పడే ఇబ్బందులు అర్థం చేసుకున్న సీఎం మానవీయ ఆలోచనకు అద్దంపట్టే దిశగా ఈ అల్పాహారం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, విద్యాశాఖాధికారులు, స్థానిక నాయకులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు స్కూటీల పంపిణీ

## - పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్

*భూపాలపల్లి రూరల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:*



భూపాలపల్లి జిల్లా పరిధిలోని దివ్యాంగులకు ప్రభుత్వం నూతనంగా అందించిన స్కూటీలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్మిశ్రాలు శుక్రవారం పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని మంజూర్నగర్లో గల ఇల్లందుక్లబ్ హౌజ్లో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల సీఎం కేసీఆర్కి ఉన్న ప్రత్యేక శ్రద్ధను ప్రతీ ఒక్కరు ఆలోచన చేయాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్వాసుదేవారెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.